




www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 19 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 59 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం..



# పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

## నాలుగో రోజు 1.30 లక్షల మంది పుణ్య స్నానాలు

## కాళేశ్వరంలో భక్తజనంతో కిక్కిరిసిన వీధులు



**భూపాలపల్లి, మే18 (అక్షరం న్యూస్ ):** సరస్వతీ పుష్కరాల సందర్భంగా కాళేశ్వర క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోతోంది. రోజురోజుకూ భక్తుల సంఖ్య పెరిగిపోతుండడంతో కాళేశ్వరం క్షేత్రంలో వీధులన్నీ సందడిగా మారాయి. పుష్కరాల్లో మొదటి రెండు రోజులు జనం పెద్దగా కనిపించకపోయినా శని, ఆదివారాల్లోనే దాదాపు రెండున్నర లక్షల మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి పుష్కర స్నానాలు ఆచరించారు. ఆదివారం ఒక్కరోజే దాదాపు 1.30 లక్షల మందికి పైగా భక్తులు సరస్వతి పుష్కరాల్లో పుణ్యస్నానాలు చేశారు. ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పుణ్యస్నాలు ఆచరించిన ప్రముఖుల్లో పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్ధండ విద్యాశంకర భారతి మహాస్వామి, హైకోర్టు న్యాయమూర్తి సుధా, ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు. భక్తుల రద్దీ పెరగడంతో మహాదేవపూర్ నుంచి కాళేశ్వరం దాకా ట్రాఫిక్ సుమారు 10 గంటల పాటు స్తంభించిపోయింది. దాదాపు 16 కిలోమీటర్ల మేర ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోవడంతో పుష్కరాలకు వచ్చిన భక్తులు నానా ఇబ్బందులు పడ్డారు. అన్నారం క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సు నడిరోడ్డుపై పంచర్ కావడంతో ట్రాఫిక్ సమస్యలు మొదలైనట్లు భక్తులు చెప్పారు. ట్రాఫిక్‌ను సరి చేసేందుకు అధికారులు నానా తంటాలు పడాల్సి వచ్చింది. వేలాదిమంది సరస్వతి ఘాట్ల వరకు మండుటెండలో కాలినడకన వెళ్లి పుణ్య స్థానాలు ఆచరించారు. ఆదివారం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిసినా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకుండా ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భక్తులకు తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చలివేంద్రాలు ఏర్పాటుచేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అలాగే భక్తులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను కూడా పంపిణీ చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా పుష్కరాలకు సంబంధించి విస్తృత ప్రచారం జరుగుతుండడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా కాళేశ్వరంలోనే విడిది చేసి వసతులు, ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ చర్యలు చేపడుతున్నారు. సరస్వతీ పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు కాళేశ్వర క్షేత్రం మొత్తాన్ని ఏరియల్ వ్యూ ద్వారా వీక్షించడం కోసం అధికారులు హెలీకాప్టర్ జాయ్ రైడ్‌ను యాత్రాదాం.ఓఆర్‌జి ద్వారా అందుబాటులోకి తెచ్చారు. హెలీకాప్టర్ ద్వారా పుష్కరాలను వీక్షించడం కోసం ఒక్కో వ్యక్తికి రూ. 4,500లను రుసుముగా నిర్ణయించారు.

# హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర!

## ఇద్దర్ని అరెస్టు చేసిన రాష్ట్ర, ఏపీ పోలీసులు

## నిందితులకు ఐఎస్‌తో సంబంధాలు





హైదరాబాద్/విజయనగరం, మే 18: పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇస్లామిక్ స్టేట్(ఐఎస్), ఇతర ఉగ్రవాద సంస్థల నిద్రాణ దళాల(స్లీపర్‌సెల్స్)పై దృష్టి సారించిన పోలీసులు.. హైదరాబాద్‌లో పేలుళ్ల కుట్రను భగ్నం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో.. హైదరాబాద్, విజయనగరం నుంచి ఇద్దరిని అరెస్టు చేశారు. వీరిలో హైదరాబాద్ వారాసిగూడకు చెందిన సయ్యద్ సమీర్, విజయనగరానికి చెందిన సిరాజ్–ఉర్–రెహ్మాన్ ఉన్నారు. సౌదీ అరేబియాలోని ఐఎస్ ఉగ్రవాదుల(హ్యాండర్లు) నుంచి వీరికి ఆదేశాలు వచ్చినట్లు ఇరురాష్ట్రాల నిఘావర్గాలు గుర్తించాయి. హైదరాబాద్‌లో పేలుళ్ల కోసం వీరు విజయనగరంలో అమ్మోనియం సల్ఫేట్, అల్యూమినియం పౌడర్‌ను కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో బాంబులను తయారు చేశారని నిర్ధారించాయి. ఇలా తయారు చేసిన బాంబులను పరీక్షించేందుకు కొన్ని ప్రదేశాలను వీరు ఎంపిక చేసుకున్నట్లు సమాచారం.

## గాజాపై ఇజ్రాయెల్ దాడుల్లో

# 103 మంది మృతి

గాజా, మే 18: పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేసింది. గాజా స్ట్రిప్ వ్యాప్తంగా శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు జరిపిన వైమానిక దాడుల్లో 103 మంది మరణించారు. ఉత్తర గాజాలోని ప్రధాన ఆస్పత్రిని సైతం మూసివేశారు. ఇజ్రాయెల్ సూచించిన షరతుల మేరకు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందానికి హమాస్ ఒప్పుకొనేలా ఒత్తిడి పెంచే ప్రణాళికలో భాగమే తాజా భీకర దాడులు. ఖాన్‌యూనిస్ నగరంలోనూ, దాని చుట్టుపక్కల జరిపిన దాడుల్లో ఇళ్లు, పునరావాస టెంట్‌లు ధ్వంసమవడంతో 48 మందికిపైగా మరణించారు. మృతుల్లో 18 మంది చిన్నారులు, 13 మంది మహిళలు ఉన్నారని నస్సెర్ ఆస్పత్రి అధికార ప్రతినిధి వీం ఫేర్స్ చెప్పారు. ఉత్తర గాజాలోని ఇండోనేసియన్ ఆస్పత్రి చుట్టూ దాడులు జరగడంతో ఆస్పత్రిని మూసివేసినట్టు వైద్యాధికారులు తెలిపారు. ప్రస్తుతం ఉత్తర గాజాలో క్షతగాత్రులకు వైద్యసేవలు అందిస్తున్న ప్రధాన ఆస్పత్రి ఇదే. తాజాగా హౌతీ రెబెల్స్ ఇజ్రాయెల్‌పై దాడులు ప్రారంభించారు. దీంతో ఆదివారం ఇజ్రాయెల్‌లోని అనేక ప్రాంతాల్లో సైరన్‌ల మోత మోగింది.



## మందుబాబులకు షాక్.. పెరిగిన

# లిక్కర్ ధరలు

తెలంగాణలో మందుబాబులకు మరో పెద్ద షాక్ తగిలింది. ఇటీవల బీర్ల ధరలను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా లిక్కర్ ధరలను పెంచింది. క్వార్టర్‌పై రూ. 10, ఆఫ్‌పై రూ. 20, ఫుల్ బాటిల్‌పై రూ. 40 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన ధరలు రేపటి (సోమవారం) నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. కాగా, చీప్ లిక్కర్, బ్రీజర్ ధరల్లో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది.



## గుల్జార్‌హౌజ్ ప్రమాదంపై విచారణకు

# ఆదేశించిన సీఎం !

హైదరాబాద్ : ఓల్డ్ సిటీలోని గుల్జార్ హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ప్రమాదానికి దారితీసిన మూలాలపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.





# హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర!

హైదరాబాద్‌లో వీరి టార్గెట్ ఏమిటి? ఎక్కడ పేలుళ్లకు కుట్రలు పన్నారు? ప్రత్యక్షంగా.. పరోక్షంగా ఎవరెవరు సహకరిస్తున్నారు? అనే కోణాల్లో వీరిని విచారించనున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

పోలీసు శాఖలో కుటుంబం

సిరాజ్-ఉర్-రెహ్మాన్ తండ్రి, సోదరుడు పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్నట్లు విజయనగరం పోలీసులు చెప్పారు. శనివారం తెల్లవారుజామున జిల్లా కేంద్రంలోని అంబటి సత్రం వద్ద వీరి ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. సిరాజ్ బీటెక్ పూర్తిచేసి, హైదరాబాద్‌లోని పలుచోట్ల ఉద్యోగాలు చేశాడు. ఆ సమయంలోనే ఇతనికి ఉగ్రవాద మాడ్యూల్స్‌తో పరిచయం ఏర్పడి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఐఎస్ సూచనలతో పేలుళ్లతో విధ్వంసం సృష్టించేందుకు కుట్ర పన్నాడని అనుమానిస్తున్నారు. ఇతను ఆన్‌లైన్‌లో అమ్మోనియా, సల్ఫర్, అల్యూమినియం పౌడర్‌ను కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఆ తర్వాతే నిఘా విభాగాలు ఇతని కార్యకలాపాలపై ఆర్నెల్లుగా కన్నేసి ఉంచినట్లు తెలుస్తోంది. కొంతకాలంగా ఇతను సోషల్ మీడియాలో పాకిస్థాన్‌కు అనుకూల పోస్టులు పెడుతున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఇతణ్ని విచారించాకే.. హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ సమీర్ పాత్ర వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఆ వెంటనే హైదరాబాద్ పోలీసులు సమీర్‌ను అరెస్టు చేశారు. వీరిద్దరినీ జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ ఉదంతంతో విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలను వీరు టార్గెట్‌గా చేసుకున్నారా? అనే చర్చ జరుగుతోంది.

# గిరిజనుల ఆచార వ్యవహారాలు, వారి మాతృభాషను రాబోయే తరానికి అందించడానికి కృషి చేయాలి





## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

భద్రాచలం మే 18

భారతదేశంలో నివసిస్తున్న గిరిజనుల యొక్క సంస్కృతి సాంప్రదాయాలు భిన్నత్వంలో ఏకత్వం లాగా పాత తరం గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు అంతరించిపోకుండా కాపాడుకుంటు వచ్చారో నేటితరం గిరిజన యువతి యువకులు ఆచార వ్యవహారాలు, వారి మాతృభాషను రాబోయే తరానికి అందించడానికి కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ప్రపంచ ప్రదర్శనశాల దినోత్సవం మరియు కోయ వీర గాథ చక్రం ప్రదర్శన డాక్యుమెంటేషన్ ప్రారంభ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గూడెంలలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలను మొక్కవోని ధైర్యంతో పెత్తందారులను ఎదిరించిన సమ్మక్క సారలమ్మలు అలాగే కాకతీయులను ఎదిరించి వీరమరణం పొందిన ఆదివాసుల ఇలవేల్పులు బాపనమ్మ చంద్రపాల వారసులు, రుద్రమదేవి పరిపాలన కాలంలో వాడుకున్న ఆయుధం, వారి యొక్క చరిత్రను వీరగాథలుగా మలిచి నేటితరం గిరిజనానికి తెలియపరచడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ప్రాచుర్యంలోకి రావడానికి మా వంతు కృషి చేస్తామని, ప్రస్తుతం ఐటిడిఏ అధికారిగా బాధ్యతలు తీసుకొని పది నెలలు గడుస్తున్నాయని ముందుగా గిరిజన విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించానని అలాగే నేటితరం గిరిజన యువతి యువకులకు పిల్లలకు భాష పట్ల సరిగా అవగాహన లేకపోవడంతో వారి భాష పై వారికి మక్కువ కలిగేలా ప్రయత్నించానని, ఆదివాసి కళలు మరియు ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా ఖండాంతరాలకు తెలిసే విధంగా గిరిజన మ్యూజియం పై ప్రత్యేక దృష్టి సారించామని, పాత తరం గిరిజనుల జీవనశైలి వ్యవసాయం వారు వాడిన పనిముట్లు పాతతరం ఇండ్లు వారు ఇలవేల్పులు పూజా విధానం నగలు గృహోపకరణాలు ఆదరణకు నోచుకోకపోవడంతో వాటిని సేకరించి మ్యూజియంలో పొందుపరచడం జరిగిందని మేము అనుకున్న దానికంటే మ్యూజియంకు టూరిస్టుల సంఖ్య ప్రతిరోజు పెరుగుతున్నదని, గిరిజనుల యొక్క కట్టుబాట్లు ఏ విధంగా ఉన్నాయో అన్ని మ్యూజియంలో పొందుపరిచామని అన్నారు. గిరిజన సంస్కృతి వారి యొక్క కట్టుబాట్లు, భాష యొక్క ప్రామాణికతను పెంపొందించుకోవడానికి ఒక ప్రాజెక్టు లాగా రూపొందించి రాబోయే తరానికి తెలిసే విధంగా ఐటీడీఏ తరపున కృషి చేస్తానని అన్నారు.

అనంతరం కోయ సంస్కృతి సాంప్రదాయాలకు చెందిన బుక్ లేట్ ను ఆవిష్కరించి, కులపతులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన కల్చర్ రిసర్చ్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుమల్ రావు, తలపతులు బండ్ల మునీశ్వరరావు, గొర్రె బాపనయ్య, బండ్ల చుక్కమ్మ, గొర్రె సత్యం, రాంబాబు ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం..

హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో ఈరోజు సాయంత్రం వర్షం కురుస్తోంది. వాతావరణం మేఘావృతంగా మారి, దిల్‌సుఖ్ నగర్, ఎల్బీనగర్, చర్లపల్లి, తార్నాక, మల్లాపూర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ), వనస్థలిపురం, నాగోల్, రామంతపూర్ ప్రాంతాల్లో వర్షం కురిసింది.

రాబోయే గంటల్లో కూకట్‌పల్లి, మియాపూర్, కొండాపూర్, లింగంపల్లి, హఫీజ్‌పేట పరిసర ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. మళ్లీ తగ్గిన బంగారం ధరలు



%పసిడి ప్రియులకు గుడ్ న్యూస్. మే 19, 2025 నాటికి భారతదేశంలో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. గత కొన్ని రోజులుగా వీటి రేట్లు తగ్గుతుండటం విశేషం. రెండు వారాల క్రితం 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర 98 వేల స్థాయిలో ఉండగా, ప్రస్తుతం మాత్రం 95 వేలకు వచ్చేసింది.

ఈ నేపథ్యంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం నేడు ఉదయం 6.30 గంటల నాటికి హైదరాబాద్‌లో 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ.95,120గా నమోదైంది. ఇక 22 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 87,190గా కలదు. ఇదే సమయంలో దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.95,270 కాగా, 22 క్యారెట్ పుత్తడి ధర 10 గ్రాములకు రూ. 87,340గా ఉంది.

వెండి రేట్లు ఎలా ఉన్నాయంటే..

ఇక వెండి ధరల విషయానికి వస్తే ఇవి కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో హైదరాబాద్, విజయవాడ, చెన్నైలో కేజీ వెండి ధర నిన్నటితో పోల్చితే రూ.100 తగ్గిపోయి రూ.106,900 స్థాయికి చేరుకుంది. ఇక ఢిల్లీలో కిలో వెండి రేటు రూ.96,900 కాగా, బెంగళూరు, పూణే, వడోదరా, ముంబై ప్రాంతాల్లో కూడా రూ.96,900 స్థాయిలోనే ఉంది.

## తులసి వనంలో గంజాయి మొక్క నిరంజన్ రెడ్డి : ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 18 : భూ కబ్జాల నిరంజన్ రెడ్డి తులసి వనంలో గంజాయి మొక్క లాంటివాడని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆరోపించారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ%ొ% మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో ఎక్కడ చూసినా కబ్జాలు, అవినీతికి పాల్పడ్డాడని.. అది చాలదంటూ.. జోగులాంబ గద్వాల జిల్లా మనోపాడు మండలం చందూర్ గ్రామంలో బినామీల పేర్లపై సర్వే నెంబర్.57 లోని 2ఎకరాల 19 గుంటలు భూమిని భూకబ్జా నిజమేనని నిర్ధారణ కావడంతో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణదారులకు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు.

వనపర్తికి ఒక చరిత్ర ఉందని, గత ఎమ్మెల్యేలు మచ్చ లేకుండా పాలన అందిస్తే.. నిరంజన్ రెడ్డి మాత్రం తులసి వనంలో గంజాయి మొక్కలాగా కబ్జాలు, అవినీతులకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, భూకబ్జాలను నిరూపించడంలో భాగంగా విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల్ జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కబ్జాలకు పాల్పడలేదని, దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారని.. నిరంజన్ రెడ్డి కబ్జాల బాగోతంపై ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. భూకబ్జాలకు పాల్పడ్డ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని కేసీఆర్, కేటీఆర్ లు బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి డిమాండ్ చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తానని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు. బ్రహ్మం, నంది మల్ల శ్యామ్,వెంటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు. నందిమల్ల చంద్రమౌళి, మండ్ల దేవన్న, సత్య శీల రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిఖనిలో మెగా జాబ్ మేళా

## మూడు వేల మందికి ఉద్యోగాలు

%గోదావరిఖని %-% రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత నిరుద్యోగ యువతీ యువకుల కోసం 60 వేల ఖాళీలను గుర్తించి భర్తీ చేయడం జరిగిందని , ఇటువంటి జాబు మేళాల నిర్వహణ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో గోదావరిఖనిలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఆయన రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , సింగరేణి సిఎండి ఎన్. బలరామ్ తో కలిసి ప్రారంభించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో యువత ఉద్యోగ నియామకాల తో పాటు రాజీవ్ యువ వికాసం మరియు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా నైపుణ్యాల ను పెంపొందిస్తూ, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా ప్రభుత్వ సంస్థ సింగరేణి సహకారంతో యువతకి ఉపాధి కల్పించేందుకు గోదావరి ఖని లో నిర్వహించిన ఈ జాబ్ మేళా కోసం హైదరాబాదు నుంచి 100 ప్రైవేట్ సంస్థలని ఇక్కడికి రప్పించిన సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో యువత ప్రపంచంలో ఏ మూలన ఉద్యోగ అవకాశాలు ఉన్నా సరే వాటినిఅందిపుచ్చుకోవాలని ,కేవలం స్థానికంగానే ఉపాధి కోసం ప్రయత్నిస్తే అవకాశాలు తక్కువగా ఉంటాయని వారు పేర్కొన్నారు .రాజీవ్ గాంధీ సివిల్స్ అభయస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి చెందిన యువతకు సివిల్స్ ఆకాంక్షలను సాకారం చేసుకోవడంలో విజయవంతమయ్యామని గుర్తు చేశారు.

అలాగే ఒకప్పుడు ప్రముఖ నగరంగా ,పారిశ్రామిక కేంద్రంగా వెలుగొందిన గోదావరిఖని ప్రస్తుతం చిన్న పట్టణ స్థాయికి పడిపోయిందని ,మళ్లీ ఈ పట్టణాన్ని మహా నగరంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని,ముఖ్యంగా సింగరేణి కాలరీస్ తన కార్యకలాపాలను నిర్వహిస్తున్నందున సింగరేణి సిటీగా గుర్తింపు తీసుకొచ్చేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.. సింగరేణి సహకారంతో రానున్న రోజుల్లో నగరంలో పలు కీలక మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు .ప్రతి నిరుద్యోగి కూడా తమకు వచ్చిన అవకాశం వినియోగించుకుంటూ అంచెలంచెలుగా ఎదగాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అభిలాషించారు

సింగరేణి చైర్మన్ , ఎండి శ్రీ ఎన్ బలరాం మాట్లాడుతూ ఉద్యోగం లేని యువత కు సమాజంలో చిన్న చూపు ఉంటుందని , దాన్ని దూరం చేసి వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు జాబ్ మేళా లను ఏర్పాటు చేసినట్లు వివరించారు .రానున్న రోజుల్లో సింగరేణి అన్ని ఏరియాల్లో ఇలాంటి జాబ్ మేళాలను సామాజిక బాధ్యత కార్యక్రమంగా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

అలాగే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణిలో 30 వినూత్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని వివరించారు అలాగే సింగరేణిలో అవినీతి ప్రక్షాళనకు కఠిన చర్యలు తీసుకున్నామన్నారు ముఖ్యంగా శ్రమజీవులైన కార్మికులను మోసగిస్తున్న అక్రమార్కులను కటకటాల వెనక్కి పంపిస్తున్నామని వివరించారు.

ముమ్ముందు కూడా కార్మికులను మాయమాటలతో మోసగించే వారిని, వేధించే వారిని వదిలిపెట్టబోమన్నారు అలాగే సాయంత్రం జాబ్ మేళా ఫలితాలను వెల్లడిస్తూ మొత్తం 5100 మంది యువత హాజరుకాగా అందులో 3029 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు

ఈ కార్యక్రమంలో గుర్తింపు , ప్రాతినిధ్య, అధికారుల సంఘ నాయకులు రాజ్ కుమార్, సదానందం, నరసింహులు , ఏరియా జీఎం లలిత్ కుమార్ మాట్లాడారు .జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి ముఖ్య అతిథులు శ్రీహర్కర వేణుగోపాల్ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఎన్. బల రామ్ నియామక పత్రాలు అందజేశారు .హైదరాబాద్ కంపెనీలను గోదావరిఖనికి తీసుకువచ్చి తమ పిల్లలకి ఉద్యోగ అవకాశాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు..



# మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్ కు

# రూ. 162. 54కోట్లు విడుదల..

**వృధాగా సముద్రంలోకి పోతున్న వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ కెనాల్ ద్వారా మళ్లింపు..**

**ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు..**

**రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)

పాలేరు: వృధాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు -పాలేరు లింక్ కెనాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ. 162. 54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని అన్నారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు.



పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు.

ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు.

నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు.

## 19న ఖమ్మంలో తిరంగ్ జెండా ర్యాలీ..

పార్టీలకతీతంగా హాజరుకానున్న జాతీయవాదులు.




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)

దేశంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా, భారత్ ఆర్మీ ధైర్యానికి సంఘీభావంగా ఈనెల 19న ఖమ్మం నగరంలో తిరంగ్ యాత్ర జరగనుంది. ఈ కార్యక్రమానికి పార్టీలకాతీతంగా జాతియవాదులు, దేశాభిమానులు హాజరుకానున్నారు. 19న సోమవారం సాయంత్రం 5గంటలకు ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ నుండి జాతీయవాదుల నేతృత్వం ప్రారంభమయ్యే ర్యాలీ సర్దార్ పటేల్ స్టేడియం వరకు కొనసాగుతుంది. ర్యాలీలో జాతీయ జెండాలని చెబూని.. జాతీయ గీతాన్ని ఆలపిస్తూ.. భారత్ ఆర్మీకి మద్దతు తెలుపుతూ జాతీయవాదులు ముందుకు సాగనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని తిరంగ్ యాత్ర కమిటీ నుండి ఆదివారం ఒక ప్రకటన విడుదల అయింది. జాతీయవాదులు, సంఘసంస్కర్తలు, మేధావులు, యువకులు పార్టీలకతీతంగా హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

# పొంగులేటికి నీరా'జనం'

**కోదాడ, పాలేరు, మధిర, ఖమ్మంనియోజకవర్గాల్లో మంత్రి శ్రీనివాస రెడ్డి పర్యటన..**

**ఘనస్వాగతం పలికిన అభిమానులు..**

**పలు శుభకార్యక్రమాలకు హాజరు.**









ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)

కోదాడ/ పాలేరు / మధిర / ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి నీరా'జనం' పలికారు. కోదాడ, పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించిన ఆయనకు స్థానిక కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాలకు హాజరైయ్యారు. కోదాడ నియోజకవర్గంలోని మోతె మండలం గొల్లగూడెంలో జరిగిన బత్తుల నాగేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. పాలేరు నియోజవకర్గంలోని కూసుమంచిలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నర్సింహారావు తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ధర్మతండాలో గుగులోత్ ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరయ్యారు. నేలకొండపల్లి మండలం అమ్మగూడెంలో పసుపులేటి సత్యనారాయణ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు తండా, కస్నాతండా, తనగంపాడు, తీర్థాల గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. కాచిరాజుగూడెంలో పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఖమ్మం నియోజకవర్గంలోని ఎస్ఆర్ హెూమ్స్ లో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు.

మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం కట్టకూరు, ముదిగొండ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

## కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి...

కాంగ్రెస్ పార్టీలోకి పలువురి చేరికలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామంలో వివిధ పార్టీల నుంచి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి పలువురి చేరికలు... కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి

## యలమంచి వారి నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న... టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)

మండలం లోని శ్రీ వంగ సీతారామయ్య ఫంక్షన్ హాల్ నందు జరిగినటువంటి యలమంచి వెంకటేశ్వరరావు, అనూష దంపతుల కుమారుని నూతన వస్త్రాలంకరణ వేడుకలో కుటుంబ సమేతంగా విచ్చేసి యలమంచి దుర్గా సాయిరాం ను టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి,

# ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులపై రైతులకు అవగాహన

చొప్పదండి /కరీంనగర్,మే 18 (అక్షరం న్యూస్)

చక్రీక వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో కురిక్యుల లో రెనాటస్ వెల్నెస్ వారి ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తుల పై రైతుల కు అవగాహన సదస్సు నిర్వహించారు.రైతులు విచక్షణ రహితంగా రసాయన ఎరువులు పురుగు మందులు వాడ రాదని పూర్వం ఎలాగైతే ప్రకృతి కి హానికలగకుండా సేంద్రియ ఎరువుల వాడామో, అలాగే రెనాటస్ వెల్నెస్ వారు ఆర్గానిక్ ఉత్పత్తులు తీసుకు వచ్చారని,వీరు కేవలం ముడు కిలోలు గోళీలు ఒక్క ఎకరం భూమికి వచ్చేవిధంగా 30 ట్రాక్టర్ ల ఆవు ఎరువు తో సమానం అయేవిధంగా తయారు చేశారని, నాణ్యమైన అధిక దిగుబడి సాధించే విధంగా వుంట్టుంది అని నల్లలరాజేందర్ తెలిపారు.

అలాగే అన్ని కూరగాయలు వారి పత్తి మొదలగు పంటలకు అధిక దిగుబడి సాధించ డానికి ఉపయోగ పడుతుంది అని తెలిపారు.వీటితో పాటుగా పీజీపీ. స్ప్రా మొదలగు ఉత్పత్తులు పంటల దిగుబడి పెపొందిచుటకు ఉపయోగ పడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు



## వివాహ వేడుకలకు హాజరైన ..మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)

ముదిగొండ మండలం బాణాపురం, వల్లభి గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి... ఘన స్వాగతం పలికిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు



# ఘనంగా మహా కుంభాభిషేక పూజలు





హోమంలో పాల్గొన్న భక్తులు
దేవతా మూర్తుల విగ్రహాలకు పూజలు చేస్తున్న ఆలయ అర్చకులు
పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల
ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయంలో
భారీగా తరలివచ్చిన భక్తులు
నేడు తరలి రానున్న కాకతీయ రాజవంశీకులు
పాల్వంచ సంస్థాన వారసులు మంత్రులు, ఎమ్మెల్యేలు



కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కాక తీయుల కాలంలోని పురాతన దేవాలయంలో ఆత్మలింగేశ్వర స్వామి జీర్ణోద్ధరణ పూర్వక ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవ పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆత్మ లింగేశ్వ ర స్వామి, విజయ గణపతి, భువ నేశ్వరి దేవి, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, వాస్తు గణ పతి, కాలభైరవ స్వామి, దక్షిణా మూర్తి, పంచముఖి ఆంజనేయ స్వామి, జోడు నాగులు, ధ్వజ స్తంభం,బలిపీఠాల ప్రతిష్ట నేపథ్యంలో 25 మంది రుత్వికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న పూజల్లో భాగంగా ఆదివారం వేద స్వస్తి స్థాపిత దేవత పూజలు దేవతా మంత్ర అనుస్థా నములు, హోమములు, నవగ్రహ దేవత మంత్ర హవనము, అంగ హోమము, దిశా హోమము, ఏకా శితి కలశ మహాస్నపనము, శయ్యాది వాస పుష్పాదివాస, ఫలాదివాసములు, షోడశ కధాన్యాస ములు, హారతి, మంత్రపుష్పం , తీర్థప్రసాద వినియోగాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జితేందర్ శర్మ నేతృత్వం లో నిర్వహించిన ఈ పూజల్లో ఆలయ ధర్మకర్త మచ్చా శ్రీనివా సరావు దంపతులు, మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. సోమ వారం నిర్వ హించే పూజలకు కాకతీ య రాజ వంశీకులు కమల్చంద్ బంజ్ దేవ్, పాల్వంచ సంస్థాన వారసులు మేక కృష్ణ కుమార్, మధు కుమార్, దామెర కుమార మురళీ మహి పాల్ హాజరుకానున్నారు. విద్యారణ్య భారతి స్వామీజీ చేతుల మీదుగా నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, జిల్లా లోని పలువురు ఎమ్మెల్యేలు, పలువురు ప్రజా ప్రతి నిధులు హాజరుకానున్నారు. సుమారు 25 వేల మంది భక్తులు హాజరవుతారనే అంచనాతో నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు .

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



పాల్వంచ (రూరల్ ),:
శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాలు, జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేశారు.

## అధికారుల అండదండలతో అక్రమాలు

**మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్**



భద్రాచలం : భద్రాచలం పట్టణంలోని కొంతమంది వ్యాపారస్తులు, భవన నిర్మాణదారులు నిర్భయంగా అధికారుల అండదండలతో అక్రమాలు చేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ అన్నారు. ఆదివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కొంతమంది బడా వ్యాపారులు ఫుట్ పాత్ ల ను ఆక్రమించుకొని వ్యాపారాలు సాగిస్తున్నారని, మరికొందరు ఎటువంటి అధికారుల అనుమతి లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని, నిర్మించిన భవనాలు విద్యుత్ అధికారులు ఎటువంటి రక్షణ కవచం లేకుండా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారని, ఈ రకంగా ఏర్పాటు చేయడం వల్ల శుక్రవారం ఒక యువకుడు ప్రాణాలు బలి కొన్నారని దాసరి శేఖర్ అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులపై విచారణ జరిపించి అనుమతులు లేని భవనాలపై, ఫుట్ పాత్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



భద్రాచలం, :భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జరిగే గిరిజన దర్బార్కు ఐటీడీఏలోని అన్నిశాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని పేర్కొన్నారు.

### సిందూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా

# తిరంగా జెండా ర్యాలీ







**లక్ష్మీదేవి పల్లి, మే 18,:**
దేశ సరిహద్దులో త్రివిధ దళాల సైనికులు చేస్తున్న పోరాటం, త్యాగాల వల్లే భారత భూభాగంలో మనందరం ఆనందంగా జీవిస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం లక్ష్మీదేవి పల్లి మార్కెట్ యార్డ్ నుండి పట్టణంలోని రైల్వే స్టేషన్ వరకు నిర్వహించిన భారీ తిరంగా యాత్ర ర్యాలీలో జిల్లా అధ్యక్షుడు తో పాటు మాజీ అధ్యక్షుడు రాష్ట్ర నాయకులు జీవీకే మనోహర్ తదితరులు పాల్గన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో ధైర్యంతో భారతదేశం ముందడుగు వేసి భారతీయత చాటి ప్రజలే భారతీయత %-% ప్రజలే దేశమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగెత్తి చాటాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నమని, భారతీయతకు ఇదొక నిదర్శనమని బైరెడ్డి తెలిపారు. దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగమైన మన సైనికులకు మనమందరం సంఘీభావం తెలపాలన్నారు. తిరంగా యాత్ర ర్యాలీలో స్వచ్ఛందంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. జీవీకే మనోహర్ మాట్లాడుతూ భారత దేశం ధర్మాన్ని నమ్ముకుందని, భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు, మన శత్రుదేశాలకు స్పష్టంగా అర్థమయ్యేలా నిరూపించారన్నారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వెతికి వెంట బడి తీవ్రవాదుల తలలు తీసే సత్తా ప్రతి భారతీయుడికి ఉందన్నారు. లక్ష్మీదేపల్లి మార్కెట్ యార్డ్ నుంచి సూపర్ బజార్ రైల్వే స్టేషన్ వరకు భోలో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో ఉత్సహంగా సాగింది. ఇరాలిలో పాల్గొన్న వాళ్లు లక్ష్మీదేపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్. పట్టణ అధ్యక్షుడు సాగర్. వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సిపిఐఎం ఆధ్వర్యంలో ఎలమంచి సీతారామయ్య 18 వ వర్థంతి సభ

భద్రాచలం : పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి ఎలమంచి సీతారామయ్య అని సిపిఐ ఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు యం.బి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. ఆదివారం ఎలమంచి సీతారామయ్య 18 వ వర్ధంతి సందర్భంగా స్థానిక చంద్రావుభవన్ లో సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బండారు శరత్ బాబు మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించిన సీతారామయ్య కార్మికుల పక్షపాతిగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. పార్టీకి మొదటి తరం నాయకులుగా పిలిచే బండారు చంద్రావు, ఎలమంచి సీతారామయ్య టీవీఆర్ చంద్రం, బివిస్ రామయ్య లు మూల స్తంభాలుగా భద్రాచలం నియోజవర్గంలో పార్టీని విస్తరింప చేశారని అన్నారు. పార్టీని వీడాలని నక్సలైట్లు అనేకసార్లు సీతారామయ్యను బెదిరించిన కుటుంబ సభ్యులపై దాడి చేసిన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి నా ప్రాణాలను విడుస్తాను గాని పార్టీని ప్రజా పోరాటాలను విడిచేది లేదని సీతారామయ్య తెగేసి చెప్పారని శరత్ బాబు అన్నారు. దుమ్ముగూడెం మండలంలో ఏ పేదవాడికి కష్టం వచ్చినా గుర్తుకొచ్చే పెద్దాయన సీతారామయ్య అని అటువంటి అమరవీరుడి చరిత్రలను నేటితరం యువత తెలుసుకోవాలని అన్నారు. ఎలమంచి సీతారామయ్య స్వతాగా రైతు అయినప్పటికీ వ్యవసాయ కూలీల పక్షాన పోరాటాలు చేసి కూలి రేట్లు పెంచేందుకు కృషి చేశారని, అనేక సందర్భాలలో సీతారామయ్య కూలీల పక్షాన నిలబడడాన్ని జీర్ణించుకోలేని భూస్వాములు సీతారామయ్యను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు. ప్రజా పోరాటాలను ఉధృతం చేయటమే సీతారామయ్య వంటి అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి . సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, ఎస్ అజయ్ కుమార్, సంద్ర భూపేంద్ర, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు, రవి తదితరులు పాల్గొన్నారు .




## ముమ్మాటికీ విద్యుత్తు శాఖ నిర్లక్ష్యమే : ఎంపీ ఓవైసీ



హైదరాబాద్ : చార్మినార్ పరిధిలోని గుల్జార్ హౌస్లో ఆదివారం ఉదయం జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై స్థానిక ఎంపీ అససుద్దీన్ ఓవైసీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదానికి ముమ్మాటికీ విద్యుత్తు శాఖ నిర్లక్ష్యమే కారణమన్నారు.

ఈ భవనంలో అనేక రోజులుగా విద్యుత్తు లైన్ లో మంటలు వస్తున్నాయని, ఈ సమాచారాన్ని స్థానికులు ఎన్ని సార్లు మొత్తుకున్నా విద్యుత్తు శాఖ అధికారులు స్పందించలేదన్నారు. షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలపై అవగాహన లేకపోవటంతో ప్రజలు కూడా మిన్నకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ ఓవైసీ డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ : గుల్జార్ హౌస్ లో అగ్నిప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలియజేశారు. కాగా ఈ ప్రమాదంలో 17 మంది మరణించారు.



## ఎన్టిపిసి భగవతి అధ్యక్షుడుగా రవి కార్యదర్శిగా పైడి సాయి.. కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక







**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం మీద** భగవతి యూత్ అసోసియేషన్ ఆదివారం ఎన్టిపిసి కాశి పల్లి లోని శ్రీమయి గ్రాండ్ లో కార్య వర్గ సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్టిపిసి కృష్ణానగర్లో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఈ యూత్ అసోసియేషన్ ఎన్నుకుంటుంది. ప్రస్తుత కార్యవర్గ సమావేశంలో ఎన్నుకున్న కార్యవర్గానికి –అధ్యక్షుడుగా జంపితి రవి , ప్రధాన కార్యదర్శిగా, పైడిసాయి కోశాధికారిగా, బత్తిని చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గంలో బుద్ధి సతీష్, ఉపాధ్యక్షలుగా మామిడాల గణేష్, ఇలియాస్ బెగ్, కొంతం సాయినాథ్ రెడ్డి –కార్యనిర్వహ%డ% కార్యదర్శులుగా ఎం.వెంకటేష్, అనుమ చంద్రశేఖర్, మసువు శివరామకృష్ణ, సహయ కార్య దర్శంగా యెగ్గడి చంద్రమోహన్, గాజుల శ్రీనివాస్ యాదవ్, ధర్మజి అరుణ్. సంయుక్త కార్యదర్శిగా సంపల్లి శ్రీకాంత్ రావు,

మాడిశెట్టి వంటి ఆకెళ్ళ సాయినీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిదులుగా నడిపెల్లి సాగర్ రావు కాట, పెట్టెం శ్రీనివాస్, రాధిక తిరుపతి వోలాల సురేష్, నడిపెల్లి అభిషేక్ రావు, ఆడెప సరంధాములు మహేందర్ గౌడ్ సదానందం శంకర్ గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలు కృష్ణానగర్ ఏరియాలో స్థానికుల అవసరాలు తీర్చడంలో భగవతి యూత్ అసోసియేషన్ ముందుంటుందని అన్నారు. పెద్దల సహకారంతో సూచనలతో అసోసియేషన్ ముందుకు నడిపిస్తామని తెలిపారు.

# వైరా లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా విజయవంతం చేయండి..

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 18 /వైరా (అక్షరంన్యూస్)**
వైరా మండలం కేజే సిరిపురం గ్రామం మచ్చ బుజ్జి పామ్ ఆయిల్ తోట నందు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం తేదీ:24-05-2025 న శనివారం రోజున వైరా నియోజకవర్గ కేంద్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని సదుద్దేశంతో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ... వైరా నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న పెద్దలు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సారధ్యంలో సింగరేణి సంస్థ సహకారంతో వైరా నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించదలచినాము ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నారు. ఇది వైరా నియోజకవర్గంలో ఎన్నడు ఇంత పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళాను నిర్వహించలేదు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం వారి యొక్క సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో ఎన్నికల్లో హామీల ప్రకారం వివిధ కంపెనీలలో మంచి జీతంతో కూడిన ఉద్యోగాన్ని కల్పించడానికి వైరా నియోజకవర్గ కేంద్రానికి కొన్ని కంపెనీలను తీసుకొచ్చి ఇక్కడున్న యువత యువకులకు అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని వైరా నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళాలను నిర్వహించదలచినాము. ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఐదు మండలల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, మంగీలాల్ నాయక్, స్వర్ణ నరేందర్, తలారి చంద్ర ప్రకాష్, పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, దొడ్డ పుల్లయ్య, మచ్చ బుజ్జి, బోళ్ళ గంగారావు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నర్వనేని అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు గరిడేపల్లి కిషోర్, నిప్పు సత్యం, తోటకూర గోపి, షేక్ జాన్ పాషా(గన్ను), నిమ్మల నాగేశ్వరరావు, ముత్తరావు, హర్ష నాయక్, నియోజకవర్గంలో వివిధ హొదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## సుందరయ్య 40వ వర్ధంతి సభకు హాజరుకానున్న

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ..

**సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 18 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం కుర్నవల్లిలో ఆదర్శ నేత పార్లమెంట్ తొలి ప్రతిపక్ష నేత పేదల పక్షపాతి సిపిఎం వ్యవస్థాపకులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ ది 19 05 2025 సాయంత్రం ఐదు గంటలకు జరుగుతుంది.

ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ మరియు రాష్ట్ర జిల్లా డివిజన్ మండల నాయకులు పాల్గొంటున్నారు. కావున పార్టీ సభ్యులు సానుభూతిపరులు తల్లాడ మండల పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి ప్రపంచ సుందరి ( అందాల) పోటీల నిర్వహణ పైన ఉన్న శ్రద్ధ, ధాన్యం కొనుగోలుపై లేదు ..

### మరో నెల రోజులు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయి.. అనే సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన హాస్యాస్పదం ..

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి

### బొంతు రాంబాబు



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 18 /వైరా ( అక్షరంన్యూస్)**
వైరా:– రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు పైన సరైన శ్రద్ధ కనపర్చడం లేదు అని ఇదే సమయంలో ప్రపంచ సుందరి అందాల పోటీల నిర్వహణ పైన మంత్రులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనపర్చడం దురదృష్టకరం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో పైడిపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కమిటీ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస ఏర్పాట్లు చేయలేదు అని నెలలు తరబడి రైతులు ధాన్యం అమ్ముకోనుటకు పడిగాపులు కాస్తున్నారు అని అన్నారు , ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులు పైన రైతులు వడదెబ్బ తగిలి మరణించిన ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి చేయుటకు రాష్ట్ర మంత్రులు శ్రద్ధ కనపర్చడం లేదు అన్నారు,ప్రపంచ సుందరి అందాల పోటీల నిర్వహణ పైన చేస్తున్న ఖర్చు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు సమకూర్చేందుకు ఉపయోగించి రైతులు ఇబ్బందులు తొలిగించే అవకాశాలు ఉన్నాయి అని అన్నారు, అకాల వర్షాలు తో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి ఇబ్బందులు పడుతున్నా మంత్రులు సమీక్ష సమావేశాలు నిర్వహించడం తప్ప కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు పరిష్కారం చేయడం లేదని మిల్లర్ల దయ దాక్షిణలపై ఆధారపడి ధాన్యం కొనుగోలు జరుగుతుంది అని అన్నారు,మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు వస్తాయి అని వాతావరణశాఖ ప్రకటించిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో ముప్పై రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయి అని సమీక్ష సమావేశంలో ప్రకటించారు అని అంటే మరో నెల రోజులు ధాన్యం రైతులు పడిగాపులు భరించాలా అని ప్రశ్నించారు ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర మంత్రులు సందర్శించి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి అని కోరారు, అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, గోపవరం సొసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, హరి వెంకటేశ్వరరావు కృష్ణమూర్తి, శివాజీ తదితరులు పాల్గొన్నారు



# ఆరోగ్యమే మహాభాగ్యయి-మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చకుర్తి రమేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన మెడికవర్ ప్రైవేట్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఎన్టిపిసి 23వ డివిజన్లో ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు.లిమెడికల్ క్యాంప్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. మెడికల్ క్యాంపు ప్రారంభించారు. వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యం మంచిగా ఉంటే అన్ని ఉన్నట్టే అని అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు అదే విధంగా మెడికల్ క్యాంపు తో పేద ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఇట్టి కార్యక్రమానికి సహకరించిన మెడికవర్ ఆసుపత్రి సిబ్బందిని ప్రత్యేకంగా అభినంది ంచారు అదేవిధంగా ఈ నియోజకవర్గంలో ఆరోగ్య సమస్యలకు విషయంలో గాని మరి ఇంకా ఏ విషయంలో ఏ సమస్య ఉన్నా మమ్మల్ని సంప్రదిస్తే రాజ్ ఠాకూర్ సహకారంతో తప్పకుండా అండదండగా ఉంటామని ప్రజలకు తెలియజేశారులిలిఈ కార్యక్రమంలో మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్ ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చకుర్తి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్ యాదగిరి యువకులు 23వ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# అందాల పోటీల్లో మన వాళ్ళు

## ఆరు సార్లు మిస్ వరల్డ్ గెల్చుకున్న ఘనత

**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి. మే 18.**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ )**

మిస్ వరల్డ్ పోటీ ఒక అంతర్జాతీయ అందాల పోటీ, ఇది 1951లో బ్రిటన్‌లో ఎరిక్ మోర్లీ అనే వ్యక్తి ద్వారా ప్రారంభించబడింది. ఈ పోటీని మొదట "ఫెస్టివల్ బికినీ కాంటెస్ట్"గా నిర్వహించారు, ఇది ఫెస్టివల్ ఆఫ్ బ్రిటన్‌లో భాగంగా జరిగింది. మీడియా దీనిని "మిస్ వరల్డ్" అని పిలవడంతో ఈ పేరు స్థిరపడింది. ఈ పోటీ అందం, తెలివితేటలు, సామాజిక కార్యక్రమాలలో నిబద్ధతను పరీక్షిస్తుంది. దీని నినాదం "బ్యూటీ విత్ ఎ పర్పస్" మొదటి మిస్ వరల్డ్ పోటీ లండన్‌లోని లిసియం బాల్‌రూమ్‌లో జరిగింది. స్వీడన్‌కు చెందిన కికి హకాన్సన్ మొదటి విజేతగా నిలిచింది. ఆమె బికినీలో కిరీటం ధరించడం వివాదాస్పదమైంది, ఎందుకంటే అప్పట్లో బికినీని అనైతికంగా భావించేవారు. ఈ వివాదం కారణంగా కొన్ని మతపరమైన దేశాలు తమ ప్రతినిధులను పంపకూడదని నిర్ణయించాయి.కాల క్రమేణా ఎరిక్ మోర్లీ ఈ పోటీని వార్షిక కార్యక్రమంగా మార్చి, "మిస్ వరల్డ్" పేరును ట్రేడ్‌మార్క్‌గా నమోదు చేశాడు. 1959 నుండి బీబీసీ ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయడం ప్రారంభించింది, దీనివల్ల ఈ పోటీ బాగా ప్రాచుర్యం పొందింది.దీని వెనుక ఎన్నో వివాదాలు కూడ ఏర్పడ్డాయి.1970లో లండన్‌లోని రాయల్ ఆల్బర్ట్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఫెమినిస్ట్ నిరసనకారులు పిండి బాంబులను విసిరారు, 1973లో విజేత మార్జోరీ వాలెస్ తన బాధ్యతలను నెరవేర్చలేక టైటిల్‌ను కోల్పోయింది. 1976లో దక్షిణాఫ్రికా నుండి శ్వేత జాతీయుల తో పాటు నల్లజాతి పోటీదారులు ఉండటంతో కొన్ని దేశాలు బహిష్కరించాయి.2001 నుండి మిస్ వరల్డ్ టాలెంట్, 2003 నుండి మిస్ వరల్డ్ స్పోర్ట్స్, 2004 నుండి మిస్ వరల్డ్ టాప్ మోడల్, 2005 నుండి బ్యూటీ విత్ ఎ పర్పస్, 2012 నుండి మల్టీమీడియా వంటి ఫాస్ట్-ట్రాక్ ఈవెంట్స్ ప్రవేశపెట్టబడ్డాయి. 2016 నుండి ఈ ఈవెంట్స్ విజేతలు సెమీఫైనల్స్‌కు ఆటోమేటిక్‌గా అర్హత పొందుతారు.2003లో బీచ్ బ్యూటీ ఈవెంట్ ప్రవేశపెట్టబడింది, కానీ 2013లో బికినీని బాలినీస్ సరోంగ్‌తో భర్తీ చేశారు. 2015లో స్విమ్‌సూట్ ఈవెంట్‌ను పూర్తిగా తొలగించారు. భారతదేశం మిస్ వరల్డ్ పోటీలో ఆరు సార్లు విజయం సాధించింది. 1966 లో రీటా ఫారియా మొదటి భారతీయురాలు ఆసియా మహిళగా మిస్ వరల్డ్ టైటిల్ గెలిచింది. ఆమె మెడికల్ విద్యార్థిగా ఉండగా ఈ విజయం సాధించింది. 1994 లో ఐశ్వర్య రాయ్, ఆమె అందం, తెలివితేటలతో రెండో భారతీయ విజేతగా నిలిచింది. ఆ తర్వాత 1977 లో దయానా హెడెన్ 1999 లో యుక్తా మూఖీ 2000 లో ప్రియాంక చోప్రా.2017లో మానుషి చిల్లర్ భారతీయ విజేతగా 17 సంవత్సరాల తర్వాత భారత్‌కు కిరీటం తెచ్చింది.ఈ సారి మన హైదరాబాద్ నగరం లో మిస్ వరల్డ్ పోటీ 2025 మే 7 నుండి గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ సెర్మనీతో ప్రారంభమైంది. 110 దేశాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు, మిస్ ఇండియా నందిని గుప్తా త్రివర్ణ పతాకంతో ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని ప్రదర్శించడంతో పాటు రామప్ప దేవాలయం, పోచంపల్లి చేనేత కేంద్రం వంటి ప్రదేశాలను పరిచయం చేస్తోంది. మిస్ వరల్డ్ సంస్థ బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా గత 70 సంవత్సరాలలో 1 బిలియన్‌కు పైగా పిల్లల స్వచ్ఛంద సంస్థల కోసం సేకరించింది. ఈ పోటీ స్త్రీల సాధికారత, సామాజిక సమస్యలపై అవగాహన పెంచడం లో కీలక పాత్ర పోషిస్తుంది.మిస్ వరల్డ్ పోటీ ప్రపంచవ్యాప్తంగా 100 కంటే ఎక్కువ దేశాలలో ఫ్రాంచైజ్‌లను కలిగి ఉంది.ఇది అందం, తెలివితేటలు, సామాజిక బాధ్యతలను కలిపి ప్రదర్శించే ఒక వేదికగా నిలుస్తుంది.ఈ కార్యక్రమ నిర్వహణ,అంతర్జాతీయంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రమోట్ చేయాలని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇప్పటికే హైద్రాబాద్,వరంగల్,రామప్ప దేవాలయాలకు సుందరీమణులు దర్శనం చేసుకోవడం జరిగి పోయింది. ప్రభుత్వ అంచనాలకు అనుగుణంగా ఈ కార్యక్రమం సఫలమై తెలంగాణ రాష్ట్రం అంతర్జాతీయ స్థాయి లో మరో అడుగు ముందుకు వేయాలని ఆశిద్దాం.




## కాలనీలో చెడిపోయిన బోర్లకు మరమ్మతులు చేపిచ్చిన మాజీ సర్పంచ్ లావణ్య



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 18 అక్షరం న్యూస్ ::**
పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య రామగిరి మండలం ముస్త్యాల గ్రామం ఎస్సీ కాలనీలో రెండు బోర్లు చెడిపోవడంతో కాలనీ వాసులు మంచినీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్యని బోర్లు మరమ్మతులు చేయించవని అడగగా మానవతా దృక్పథంతో సానుకూలంగా స్పందించి పదవి ఉన్నా లేకున్నా గ్రామ సేవే నా లక్ష్యం అని మరమ్మతులు చేయించి కాలనీవాసుల మన్ననలు పొందారు. లావణ్య మాట్లాడుతూ నేను పదవిలేని కాలంలోనే ప్రజాసేవ చేశానని ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకున్నానని అలాగే నాకు పదవి ఉన్నా లేకున్నా, నేను గ్రామ సేవ చేయడంలో ముందు ఉంటానని అన్నారు. ముందు ముందు గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని అన్నారు. బోర్లు మరమ్మతులు చేయించడం పై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మే 18, అక్షరం న్యూస్.**
పద్మశాలి సేవా సంఘం జిల్లా అడక్ కమిటీ అధ్యక్షులు వలస నీలయ్య ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించారు. పద్మశాలి కుల బాంధవులు గోదావరిఖని యూత్ అధ్యక్షుల మాటేటి సతీష్ తల్లి ఇటీవల మృతి చెందడం తో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. అనంతరం ఆర్థిక సహాయం నగదును అందించారు. మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వారి వెంట రామగిరి మండల అధ్యక్షులు కుంట శ్యామ్ తో పాటు పద్మశాలి కుల బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ.1 ఏరియాలో ఘనంగా ముగిసిన "మెగా జాబ్ మేళా"

### - అధిక సంఖ్యలో పాల్గొన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు.. నియామక పత్రాలు జారి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని మరియు పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో "మెగా జాబ్ మేళా" కార్యక్రమం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో ఆదివారం భారి ఎత్తున నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, హర్కర వేణుగోపాల్ రావు ప్రభుత్వ సలహా దారు, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐఆర్ఎస్, డి.సత్యనారాయణ రావు డైరెక్టర్ (ఇ.అండ్.యం), డైరెక్టర్ (ప్లానింగ్ %ఆ% ప్రాజెక్ట్)%ఆ% (పా) కె.వెంకటేశ్వర్లు, కే. రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి, ఐయన్.టి.యు.సి, ఆర్జీ.1 ఏరియా ఉపాధ్యక్షులు సదానందం, పెద్ది నర్సింహులు సియంఓఏఐ జనరల్ సెక్రటరి మరియు రఘుపతి జియం హెచ్.ఆర్.డి, ఆర్జీ.1,2,3 జియంలు డి.లలిత్ కుమార్, సుధాకర్ రావు, బండి వెంకటయ్య హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళాను ప్రారంభించటం జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి రామగుండం శాసనసభులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా తెలంగాణా రాష్ట్ర డిప్యూటీ సిఎం గౌ.శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ఆదేశానుసారం సింగరేణి సంస్థ సి%ఆ%ఎం.డి శ్రీ ఎన్.బలరాం ఐఆర్ఎస్ గారి సూచనల మేరకు రామగుండం ఏరియా 1,2,3 ఆధ్వర్యంలో "మెగా జాబ్ మేళా" కార్యక్రమాన్ని ఈ రోజు ఎంతో ఘనంగా నిర్వహించటం జరిగిందని తెలిపారు. హైదరాబాదుకు చెందిన సుమారు 100 ప్రైవేటు కంపెనీలు పాల్గొనగా సుమారు 8000 వేల పై చిలుకు నిరుద్యోగులు పాల్గొనగా ఇందులో 3000 మందిని ఎంపిక చేసి ఉద్యోగ ఉత్తర్వులను అందజేయడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇదొక చక్కటి అవకాశం అని దూర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాల కోసం తిరిగే అవసరం లేకుండా ఉన్న ఊరిలో చదువుకు తగిన అవకాశాలు దొరకటం ఒక అదృష్టం అని తెలిపారు. ఈ జాబ్ మేళాకు యువత ఎంతో ఉత్సాహంగా ఉదయం 6 గంటల నుండే ఇంటర్వ్యూలకు హాజరైనారు అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా కూలర్లు, మజ్జిగ, చల్లటి నీరు, స్నాక్స్, టి తోపాటు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేసినందుకు సింగరేణి యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం ఇంటర్వ్యూ ఆధారంగా సెలక్ట్ అయిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఉద్యోగ ఉత్తర్వులను అందజేయడం జరిగింది. ఉద్యోగ ఉత్తర్వులు అందుకున్న వారి కుటుంబాలు కూడా ఎంతో సంతోషానికి గురయ్యారు, ఈ అవకాశం కల్పించిన సింగరేణి సంస్థకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటారని తెలిపారు.

ఈ సందర్భంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్ బలరాం ఐఆర్ఎస్ గారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ద్వారా మొదటిసారిగా నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం తిలక్ నగర్ నందు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులను నిర్వహించి 100 మందికి పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా ఇదివరకే కల్పించటం జరిగిందని తెలిపారు. అలాగే వోల్వో ఆపరేటర్ శిక్షణ ఇచ్చి మరో 150 మంది అభ్యర్థులకు ఉపాధి కల్పించడం జరిగినది. దీనివలన సంస్థలో పని చేసే ఉద్యోగులకే కాక పరిసర ప్రాంత మరియు ప్రాభవిత గ్రామాల నిరుద్యోగులకు ఇది వారికి జీవనోపాధి అవుతుందని ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, నోబెల్ ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్ సురేష్, ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేష్ రహీం ఇతర అధికారులు, నాయకులు, వివిధ యూనియన్ ప్రతినిధులు, భారి ఎత్తున అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## మాస్క్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
జామా మస్జిద్, అహ్లె హదీస్, అశోక్ నగర్, గోదావరిఖని,. ఆదివారంమస్జిదు కమిటీ అధ్వర్యములో భవ్య కంటి హాస్పిటల్, లక్ష్మీనగర్, డాక్టర్ ఆర్. భవ్య సౌజన్యముతో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో 150 మందికి పైగా సభ్యులు ఉచిత కంటి చికిత్స చేయించుకోవడం జరిగినది. ఇందులో డాక్టర్ ఆర్. భవ్యచికిత్స శిబిరములో మందులు ఉచితముగా పంపిణీ చేశారు. ఇందు ఈ కార్యక్రమంలో సభ్యుల నుండి మంచి స్పందన లభించింది. మస్జీదు కమిటి తరఫున డాక్టర్ ఆర్. భవ్య కి మరియు వారి హాస్పిటల్ స్టాఫ్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఈ యొక్క శిబిరములో అధ్యక్షులు అబ్దుర్రాఫుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం.డి ఫయాజ్ అలీ, కార్యవర్గ సభ్యులు ఎండి నవాజ్ ఎండి ఘని ఎండి రఫీ ఏ హక్కీం ఎండి యసిన్ ఎండి మౌలానా ఎండి అబిద్ ఎండి ముత్తలిబ్ ఎండి షహీద్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల శాపంగా మారిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు.. ప్రశ్నార్థకంగా మారనున్న ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు.. ఏఐఎస్ఎఫ్

# ఇంజనీరింగ్ ఫీజుల పెంపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)**

ఇంజనీరింగ్ ఫీజుల పెంపు ఆలోచనను ప్రభుత్వం విరమిచ్చుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వం డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో ఆదివారం నాడు ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ2025 - 2026 విద్యా సంవత్సరం గాను రాష్ట్ర ప్రభుత్వం పెంచనున్న ఫీజులు పెంపుతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుంది. అన్నారు ఆడిటు నివేదికల ఆధారంగా ఎఫ్ఆర్సి ఇంజనీరింగ్ ఫీజులు నిర్ణయిస్తుంది దీనిని ఆసరాగా చేసుకున్న రాష్ట్రంలో కొన్ని ప్రైవేట్ కళాశాలలో తాము ఇష్టానాసారంగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టి విచ్చలవిడిగా పేజీలు దండుకునే పనిలో పడ్డాయి విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఇంజనీరింగ్ విద్యను పూర్తిగా కార్పొరేటీ కరణ ప్రైవేటీకరణ వ్యాపారీకరణ కమర్షియజేషన్ చేస్తూ ప్రతి ఏటా 35 నుంచి 75% వరకు ఫీజులు పెంచుకుంటూ పోతే పేద మధ్యతరగతి అనగారిన వర్గాలకు ఇంజనీరింగ్ విద్య అందరి ద్రాక్షగా మారుతుంది. అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుపేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను ప్రధానంగా ఇంజనీరింగ్ విద్యను ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ఇంజనీరింగ్ విద్యను పేద విద్యార్థులకు అందుబాటులో ఉంచి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులు నియంత్రణపై ప్రభుత్వం చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఇంజనీరింగ్ కాలేజీలు ఫీజు నిర్ణయాలను వీలైనన్నిసార్లు సమీక్షించాల్సిన అవసరం ఉంటుంది అన్నారు ఇంజనీరింగ్ కాలేజీలు రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పై ఆధారపడినటువంటి కళాశాలలో చాలా ఉన్నాయి. ఇంజనీరింగ్ ఫీజుల అక్రమ డొనేషన్లను నియంత్రించకుండా ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి చోద్యం చూస్తుందన్నారు

రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన ఆడిట్ తనిఖీల రిపోర్టును బహిర్గతం చేసి తప్పుడు నివేదికలు ఇచ్చిన కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు ఎలాంటి సౌకర్యాలు లేనటువంటి ఇంజనీరింగ్ కళాశాల పైన తగు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ గా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అధిక డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలపై ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్ జిల్లా నాయకులు గోపి ప్రతాప్ రాకేష్ పవన్ నరేందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..




## ఈలపోలు వారి వివాహ వేడుకలో పాల్గొన్న... టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)**

పెనుబల్లి : మండల పరిధిలోని కుపెనుగుంట్ల గ్రామానికి చెందిన వేలపోలు సత్యం చిన్న కుమారుడి వివాహ వేడుకలో టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు వారి సతీమణి శ్రీవల్లి తో విచ్చేసి వరుడును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## సన్మాన కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరు కావాలి- ఐలయ్య యాదవ్



**ఓదెల/పెద్దపల్లి మే 18 (అక్షరం న్యూస్ 28న)**

జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులకు భారీ సన్మాన కార్యక్రమానికి ఉద్యమకారులు భారీగా తరలి రావాలని పిలుపు ఇచ్చిన ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఓదెల మండల కేంద్రంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 28న బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రతి తెలంగాణ ఉద్యమ నాయకులు మరియు, మహిళ ఉద్యమకారులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి రాష్ట్ర మంత్రివర్యులు దూదిళ్ళ శ్రీధర్ బాబు , పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ,ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ , చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి తోపాటు ,పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొంటున్నారని మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ తదితర ప్రముఖులు హాజరవుతారని కావున జిల్లాలో ఉన్న ఉద్యమకారులు భారీగా తరలి వచ్చి తమ ఐక్యతను తెలియజేయమని కోరారు జూన్ 2న తెలంగాణ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పాలని కోరారుఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి , చర్లపల్లి సురేష్ గౌడ్ , పలకల నరసింహా రెడ్డి , నూతి శంకర్ ,కందుల అశోక్ ,పబ్బ తిరుపతి గౌడ్ , వేల్పుల కుమార్ , బూరుగుపల్లి పుల్లారెడ్డి , లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు...

## వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

**అధ్యక్ష, కార్యదర్శులుగా అయిల రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్.**



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా)మే 18, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్య క్షుడిగా ఐల రమేష్, ప్రధాన కార్య దర్శిగా మంద శ్రీనివాస్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా ఏ.రాజేంద్రప్రసాద్ వ్యవహరించారు. గౌరవ అధ్యక్షులు అమ్మిని శెట్టి రాజలింగు, బైరగోని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చొప్పరి సుమన్, కందునూరి కుమార్ ఎలగందుల మల్లేశం, పల్ల సురేష్, ఎనగందుల ఎల్లయ్య, కోశాధికారి సుంక వేణు, సహాయ కార్యదర్శిగా పళ్ళ శ్రీనివాస్ ఎలిగేటి రమేష్ కొలిపాక రవీందర్ , ఉల్లంగుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా కామని శ్రీకాంత్ ముఖ్య సలహాదారులు ఎం.రాజేంద్రప్రసాద్, కొమరవెల్లి భాస్కర్, సుగుణాకర్, లీగల్ అడ్వైజర్ గా కోడెం అజయ్, సర్వోత్తమ్ రెడ్డి, సత్యనారాయణ, కోచ్ గా అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

## పాతబస్తీ అగ్నిప్రమాద ఘటన పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి..

**ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 18( అక్షరంన్యూస్)**



హైదరాబాద్ పాత బస్తీలోని మీర్ చౌక్ వద్ద ఆదివారం ఉదయం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం దురదృష్టకరమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియా కు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు

నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే వారు త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, క్షతగాత్రులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## మహిళా సంఘాల నాయకురాల్లపై ప్రభుత్వ వైఖరి ఖండించండి.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అందాల పోటీలను వ్యతిరేఖిస్తు నిరసన తెలియజేస్తున్నా మహిళా సంఘాల నాయకురాల్లను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికచర్య. దీనిని మా ప్రజాసంఘాలు తీవ్రంగాఖండిస్తున్నాయని ఏఐఎఫ్టియు వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ ఉపాధ్యక్షులు ఏం రాయమల్లు సింగరేణి గోదావరి లోయ బొగ్గ గాని కార్మిక సంఘం అధ్యక్షులు జి రాములు, రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. ఐద్వా, చైతన్య మహిళా సంఘం, ఐద్వా, సంఘాల నాయకురాళ్ళు సంధ్య, మల్లు లక్ష్మి, శ్రీదేవి, అనురాధ,పద్మ, రాజేశ్వరి లపై అరెస్టుల పేర జరుగుతున్న నిర్భందాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని మేం కోరుతున్నాం. అందాల పోటీలనిర్వహణ కు కోట్ల రూపాయలుప్రజలసొమ్ము దుర్వినియోగంచేస్తుంది.

రాష్ట్రంలో జరుగుతున్న అక్రమముందస్తుఅరెస్ట్ లను ఆపివేయాలని డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు.

# పసిడి పరుగుకు బ్రేక్..



## ట్రంప్ ప్రకటనల ప్రభావంతో మార్కెట్‌లో బంగారం అమ్మకాలు పెరగడంతో ధరలు పడిపోయాయి

ఒక్క రోజే రూ.2,400 పతనం. రూ.94,000 వరకు తగ్గే అవకాశం .న్యూఢిల్లీ: పసిడి పరుగుకు బ్రేక్ పడింది. నిన్న మొన్నటి వరకు రేసు గుర్రంలా పరిగెత్తిన పుత్తడి ధర బుధవారం ఒక్కసారిగా బ్రేక్ తీసుకుంది. మంగళవారం ఢిల్లీ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో రూ.1,02,100 పలికిన 10 గ్రాముల మేలిమి బంగారం ధర బుధవారం రూ.2,400 పతనమై రూ.99,200కు చేరింది. ఫ్యూచర్స్ మార్కెట్‌లోనూ ఇదే పరిస్థితి. జూన్‌లో డెలివరీ ఇచ్చే 10 గ్రాముల మేలిమి బంగా రం ధర బుధవారం మల్టీ కమోడిటీస్ ఎక్స్ఛేంజిలో (ఎంసీఎక్స్) రూ.1,435 తగ్గి రూ.95,905 వద్ద ట్రేడైంది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పుత్తడి ధర దిగొస్తోంది. మంగళవారం రికార్డు స్థాయిలో 3,500.33 డాలర్లకు చేరిన ఔన్స్ (31.10 గ్రాములు) పసిడి ధర బుధవారం 3,300–3,318 డాలర్ల మధ్య ట్రేడైంది. 'పసిడి ధర చాలా బలహీనంగా ఉంది. ఈ నెల 3 తర్వాత ధర ఇంత భారీగా తగ్గడం ఇదే మొదటిసారి. అయితే ఇది స్వల్ప కాలిక దిద్దుబాటు మాత్రమే' అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ రీసెర్చి అనలిస్టు జతిన్ త్రివేది చెప్పారు. వచ్చే కొద్ది రోజుల్లో దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.94,000 నుంచి రూ.98,000 మధ్య ట్రేడయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా.

అమ్మకాలు కష్టమే: బంగారం ధరలు లక్ష రూపాయలకు అటూఇటూగా కదలాడుతున్న నేపథ్యంలో అమ్మకాల పరిమాణం 9–11 శాతం పడిపోయే అవకాశం ఉందని రేటింగ్ కంపెనీ క్రిసిల్ అంచనా వేసింది. ఈ ప్రభావం ఇప్పటికే పెళ్లిళ్ల సీజన్, ఈ నెల 30న వచ్చే అక్షయ తృతీయ అమ్మకాలపై కనిపిస్తోంది. ప్రధాన నగరాల్లో ఏ నగల షాపు చూసినా బోసిపోయి కనిపిస్తోంది. వచ్చే కొద్ది మంది కూడా కొద్దిపాటి కొనుగోళ్లతోనే సరిపెడుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పెళ్లిళ్ల సీజన్ అమ్మకాలు 40 శాతం కూడా లేవని వ్యాపారులు చెబుతున్నారు.

విలువపరంగా ఓకే: గత ఆర్థిక సంవత్సరం దేశీయ మార్కెట్‌లో పసిడి ధర 25 శాతం పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు చూసినా 20 శాతం పెరిగింది. ఇవే ధరలు కొనసాగితే ఈ ఆర్థిక సంవత్సరం (2025–26) అమ్మకాల పరిమాణం 9–11 శాతం తగ్గినా, అమ్మకాల విలువ మాత్రం గత ఏడాదితో పోలిస్తే 13 నుంచి 15 శాతం పెరిగి రూ.5 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని క్రిసిల్ చెబుతోంది.

తగ్గిన ట్రంప్ జోరే కారణం: తాజా పరిణామాల నేపథ్యంలో వాణిజ్య యుద్ధం విషయంలో ట్రంప్ తెగే వర కూ లాగకపోవచ్చనే అంచనాలు పసిడి ధరలపై ప్రభావం చూపాయి. పెట్టుబడుల రక్షణ కోసం నిన్న మొన్నటి వరకు పసిడిని కొనుగోలు చేసిన మదుపరులు బుధవారం ఒక్కసారిగా అమ్మకాలకు దిగారు. ఫెడ్ చైర్మన్ జెరోం పోవెల్‌ను ఆ పదవి నుంచి పీకి పారేస్తామని కొద్ది రోజుల క్రితం ప్రకటించిన ట్రంప్ మంగళవారం ఒక్కసారిగా దీనిపై వెనక్కి తగ్గి అలాంటి ఆలోచనే లేదనడం కూడా మార్కెట్‌కు ఊరట కలిగించింది.




## మార్కెట్లోకి రూ.2 లక్షల కోట్ల విలువైన షేర్లు!

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో దేశీయ స్టాక్ మార్కెట్ ఇప్పటికే తీవ్ర ఆటుపోట్లకు లోనవుతోంది. ఇది చాలదన్నట్టు వచ్చే నెల రోజుల్లో దేశీయ మార్కెట్‌కు మరో ప్రమాదం కనిపిస్తోంది...**

**మార్కెట్లోకి రూ.2 లక్షల కోట్ల విలువైన షేర్లు!**

**ముగియనున్న యాంకర్ ఇన్వెస్టర్ల లాకిన్ పీరియడ్**



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో దేశీయ స్టాక్ మార్కెట్ ఇప్పటికే తీవ్ర ఆటుపోట్లకు లోనవుతోంది. ఇది చాలదన్నట్టు వచ్చే నెల రోజుల్లో దేశీయ మార్కెట్‌కు మరో ప్రమాదం కనిపిస్తోంది. ఇటీవల పబ్లిక్ ఇష్యూకి వచ్చిన 22 కంపెనీల ఐపీఓల్లో ఫర్మ్ అలాట్‌మెంట్లు పొందిన యాంకర్ ఇన్వెస్టర్లు వచ్చే నెల రోజుల్లో తమ వద్ద ఉన్న దాదాపు రూ.2.36 లక్షల కోట్ల విలువైన షేర్లను మార్కెట్లో కుమ్మరించే ప్రమాదం కనిపిస్తోంది. లాకిన్ పీరియడ్ కారణంగానే..సెబీ నిబంధనల ప్రకారం ఐపీఓల్లో ఫర్మ్ అలాట్‌మెంట్ పద్దతిలో షేర్లు పొందిన యాంకర్ ఇన్వెస్టర్లు కనీసం మూడు నెలల వరకు ఆయా కంపెనీల షేర్లను అమ్మకూడదు. ఆ తర్వాత ఇష్టమైతే అమ్మి సొమ్ము చేసుకోవచ్చు. అయితే మంచి కంపెనీల ఐపీఓల్లో కొంతమంది యాంకర్ ఇన్వెస్టర్లు తమ వద్ద ఉన్న షేర్లలో కొద్ది మొత్తా న్ని అయినా అమ్మి సొమ్ము చేసుకోవాలనుకుంటారు. ఈ కారణంగానే వచ్చే నెల రోజుల్లో అనేక మంది యాంకర్ ఇన్వెస్టర్లు తమ వద్ద ఉన్న ఐపీఓ షేర్లలో పెద్ద మొత్తాన్ని సెకండరీ మార్కెట్లో కుమ్మరించే అవకాశం ఉందని భావిస్తున్నారు.జాబితాలోని కంపెనీల షేర్లు..యాంకర్ ఇన్వెస్టర్ల లాక్ పీరియడ్ ముగిసే షేర్లలో హ్యుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎం ఐఎల్) కూడా ఉంది. ఈ కంపెనీ గత ఏడాది అక్టోబరులో రూ.27,870 కోట్ల అతిపెద్ద భారీ ఐపీఓ జారీ చేసి రికార్డు సృష్టించింది.ఈ కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్లకు జారీ చేసిన షేర్లలో 50.78 కోట్ల షేర్లకు వచ్చే నెల లాకిన్ పీరియడ్ ముగియబోతోంది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ ఎంత లేదన్నా రూ.81,821.65 కోట్ల వరకు ఉంటుంది.హ్యుండయ్ మోటార్‌తో పాటు డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్, స్విగ్గీ, వారీ ఇంజినీర్స్, డెంటా వాటర్ అండ్ ఇన్‌ఫ్రా, అజాక్స్ ఇంజనీరింగ్, డిఫ్యూజన్ ఇంజనీర్స్, నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, గోదావరి బయోరిఫైనరీస్ వంటి కంపెనీల షేర్లు కూడా ఉన్నాయి. దీంతో ఈ కంపెనీల షేర్లు సెకండరీ మార్కెట్లో తీవ్ర ఆటుపోట్లకు లోనయ్యే ప్రమాదం కనిపిస్తోంది.




## నేరేడు పండ్లను విడిచిపెట్టకుండా తినండి..



వేసవి కాలంలో మనకు అనేక రకాల సీజనల్ పండ్లు లభిస్తుంటాయి. వాటిల్లో నేరేడు పండ్లు కూడా ఒకటి. వేసవి కాలం ముగింపు దశకు వచ్చే సరికి ఈ పండ్లు మనకు చాలా ఎక్కువగా లభిస్తాయి. అయితే ఈ పండ్లను తినేందుకు అసలైన సీజన్ ఇదే. నేరేడు పండ్లను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. నేరేడు పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలో నేరేడు పండ్లు, వాటి విత్తనాలను ఉపయోగిస్తారు. అనేక వ్యాధులను నయం చేసేందుకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. నేరేడు పండ్లను తింటే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

రోగ నిరోధక శక్తికి..నేరేడు పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటుండాలి. లేదా ఈ పండ్లకు చెందిన విత్తనాలను పొడిగా చేసి దాన్ని ఒక టీస్పూన్ మోతాదులో నీటిలో కలిపి రోజూ ఉదయం, సాయంత్రం భోజానికి 30 నిమిషాల ముందు తాగుతుండాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. నేరేడు పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన ఆస్ట్రింజెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరిగి శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

గుండె ఆరోగ్యానికి..నేరేడు పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. బీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. నేరేడు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ పండ్లలో పాలిఫినాల్స్ ఇంకా ఆంథో సయనిన్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గుతాయి. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

బరువు తగ్గాలనుకునే వారికి..నేరేడు పండ్లలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. అంత సులభంగా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ పండ్లను తింటే శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దగ్గు, జలుబు ఉన్నవారు నేరేడు పండ్లను తింటే త్వరగా ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే జీర్ణాశయం, పేగుల్లో అల్సర్లు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే పుండ్లు త్వరగా మానిపోతాయి. విరేచనాల సమస్య ఉన్నవారు నేరేడు పండ్లను తింటే త్వరగా కోలుకుంటారు. శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది. ఇలా ఈ పండ్లతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

## రోజూ టొమాటో జ్యూస్‌ను తాగితే ఇన్ని లాభాలు కలుగుతాయా.. తెలిస్తే వెంటనే తాగడం మొదలు పెడతారు..



టొమాటోలను మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. వీటిని అనేక రకాల కూరల్లో వేస్తుంటారు. టొమాటోలు లేకుండా మనం ఏ కూరను పూర్తి చేయం అంటే అతిశయోక్తి కాదు. నిత్యం మనం చేసే అనేక కూరల్లో టొమాటోలను వేస్తుంటారు. టొమాటోలను వేస్తే కూరలకు మంచి రుచి వస్తుంది. కూరలు చిక్కగా కూడా కనిపిస్తాయి. అయితే టొమాటోలను రోజూ గ్రీన్ సలాడ్ రూపంలో పచ్చిగా కూడా తినవచ్చు. లేదా ఉదయం పరగడుపునే టొమాటో జ్యూస్‌ను ఒక కప్పు మోతాదులో కూడా సేవించవచ్చు. టొమాటోలను తింటున్నా లేదా వాటి జ్యూస్‌ను రోజూ తాగుతున్నా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటి వల్ల మన శరీరానికి కలిగే మేలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.గుండె ఆరోగ్యానికి..టొమాటోలలో విటమిన సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీని వల్ల శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబ వంటి సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే టొమాటోలలో విటమిన్ ఎ కూడా అధికంగానే ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి సమస్యలు ఉన్నవారు రోజూ టొమాటో జ్యూస్‌ను తాగుతుంటే ఫలితం ఉంటుంది. టొమాటోలలో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవి మనకు శక్తిని, పోషణను అందిస్తాయి. రోగాలు రాకుండా చూస్తాయి. టొమాటోలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు రోజూ టొమాటో జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.కండరాల నొప్పులకు..టొమాటో జ్యూస్‌ను తాగితే అందులో ఉండే లైకోపీన్ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తుంది. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. టొమాటోలలో ఉండే మెగ్నిషియం కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. కండరాలు రిలాక్స్ అయ్యేట్లు చేస్తుంది. దీంతో కండరాల నొప్పులు తగ్గుతాయి. శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారు టొమాటో జ్యూస్‌ను రోజూ తాగుతుంటే ఒళ్లు నొప్పులు తగ్గిపోతాయి. అలాగే రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు ఈ జ్యూస్‌ను రోజూ తాగితే ఎంతగానో ఫలితం ఉంటుంది.చర్మ సంరక్షణకు..టొమాటోలలో ఉండే లైకోపీన్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) ను తగ్గిస్తుంది.

## అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండాలని చూస్తున్నారా..?

### అయితే ఈ సరికొత్త డైట్‌ను పాటించండి..!



ఆరోగ్యంగా ఉండేందుకు మనకు అనేక రకాల డైట్స్ అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ సౌకర్యానికి అనుగుణంగా ఉండే డైట్‌ను పాటిస్తుంటారు. అయితే ప్రస్తుతం ఒక డైట్ మాత్రం బాగా ట్రెండింగ్‌లో ఉంది. అదే మైండ్ డైట్. రెండు రకాల డైట్‌లను కలిపి ఈ డైట్‌ను రూపొందించారు. మెడిటరేనియన్‌తోపాటు డ్యాష్ డైట్‌ను కలిపి మైండ్ డైట్‌ను రూపొందించారు. రష్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌కు చెందిన పరిశోధకులు ఈ డైట్‌కు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా పలు ఆహారాలను వారంలో నిర్దిష్టమైనన్ని సార్లు కచ్చితంగా తీసుకోవాలి. అలాగే కొన్ని ఆహారాలను తీసుకోవడం మానేయాలి. లేదా వారంలో చాలా తక్కువ సార్లు తీసుకోవాలి. ఇలా మైండ్ డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. దీంతో అనేక ప్రయోజనాలు పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.ఏం తినాలి..? మైండ్ డైట్‌లో భాగంగా వారంలో కనీసం 6 సార్లు కూరగాయలు, ఆకుకూరలను తినాలి, పిండి పదార్థాలు లేని కూరగాయలను ఏదో ఒకటి కచ్చితంగా రోజూ తినాలి. వారంలో కనీసం 2 సార్లు బెర్రీలను తినాలి. వారంలో కనీసం 5 సార్లు నట్స్‌ను తీసుకోవాలి. రోజూ ఆలివ్ ఆయిల్‌ను వంటలకు కచ్చితంగా ఉపయోగించాలి. ఓట్ మీల్, బ్రౌన్ రైస్‌ను వారంలో కనీసం 3 సార్లు తినాలి. వారానికి ఒకసారి చేపలను కచ్చితంగా తినాలి. వారంలో 3 సార్లు బీన్స్, వారానికి 2 సార్లు చికెన్ లేదా కోడిగుడ్లను, రోజుకు ఒక గ్లాస్ వైన్‌ను (వీలుంటే) తాగాలి. ఇలా మైండ్ డైట్‌లో భాగంగా ఈ ఆహారాలను కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది.ఏం తినకూడదు..? మైండ్ డైట్‌ను పాటించే వారు మటన్ తినకూడదు. లేదా వారంలో ఒకసారి తినవచ్చు. అంతకు మించరాదు. వెన్న, నెయ్యి రోజుకు ఒక టీస్పూన్ మించకూడదు. చీజ్‌ను వారంలో ఒకసారి మాత్రమే తినవచ్చు. పేస్ట్రీలు, స్వీట్లను కూడా వారంలో ఒకసారి మాత్రమే తినాలి. వేపుళ్లను కూడా వారంలో ఒకసారి మించి తినకూడదు. ఇక మైండ్ డైట్‌ను పాటిస్తే అనేక లాభాలను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

# మృతుడు కుటుంబానికి అండగా నిలిచిన దామాల రవి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం పట్టణ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం ఎగురి సల్మాన్ రాజ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న పాలేరు మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అభిమాని మరియు బెల్లం వేణు అనుచరుడు 59వ డివిజన్ బి.ఆర్.యస్ పార్టీ. మాజీ అధ్యక్షులు దామాల రవి వారి కుటుంబాన్ని పరామ్మించి.ఆర్థిక సహాయం 5.000/- రూపాయలు ఇవ్వడం జరిగింది .దామాల రవి వారి కుటుంబాన్నీ ఓదార్చి, కుటుంబ సభ్యులతో మాట్లా డుతూ ఎల్లవేళలా మీ కుటుం బానికి బి.ఆర్.యస్ పార్టీ మరియు నేను అండగా ఉంటా నని, ఏ ఆపద వచ్చిన ఆదుకుం టామని వారికి ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో 59 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లూరి మధుబాబు ,అనబత్తుల వెంకటేశ్వర్లు, మద్దెల ఉపేందర్, నాగటి బిక్షం వెంపటి సంతోష్ బత్తుల రవి ,మరపాక కరుణాకర్, కొట్టే పాపారావు ,జాల కోటయ్య, బత్తుల వెంకన్న, నాగంటి గురుమూర్తి, షేక్ నాగులమీరా, పసుపులేటి కృష్ణ ,మద్దెల ఉదయ్, చిటిక వినయ్ ,షేక్ అంజాద్, మట్టపల్లి ఉదయ్ ,వెలుపుల మల్లి కార్జున్ పెంద్రా ప్రసాద్ ,తదితర నాయకులు పాల్గొన్నారు .

# ప్రముఖ ఆస్ట్రాలజీలను కలిసిన సివిల్ జడ్జ్...

**ఆదిలాబాద్ జిల్లా ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ బి. హుస్సేన్ ,**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 18 /వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం ప్రముఖ న్యాయవాది బి. రమేష్ ఆదివారం ప్రముఖ ఆస్ట్రాలజర్, న్యూమరాలజిస్ట్, పామిస్ట్ డాక్టర్ గండు హరి కిషోర్ గౌడ్ ను స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ఆస్ట్రాలజీ న్యూమరాలజీ, విభాగ%శీ%లలో ఎన్నో అవార్డులు బుక్ ఆఫ్ రికార్డ్స్ ను అందుకున్న డాక్టర్ గండు హరికిషోర్ గౌడ్ అభినందిస్తూ హనుమత్ మాల 41 రోజుల దీక్షలో ఉన్నవారికి శుభాకాంక్షలు తెలిపి వారి ఆశీస్సులు తీసుకొని వెళ్ళారు. ఆస్ట్రాలజీ రంగంలో ఉన్న స్థానం ఇస్తున్న గండు హరికృష్ణ ఎదగాలని ఆశించారు.

# అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

**ప్రాణ పాయ స్థితి నుండి కాపాడిన 108 ఈ ఎం టి కవిత, పైలట్ సంపత్**





మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మే 18(అక్షరం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఈశ్వరగూడెం గ్రామానికి చెందిన కుంజ రాములు అడవిలోకి తునికాకు సేకరణ చేస్తుండగాపొదలో ఉన్న అడవి పంది దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయిఅక్కడ ఉన్న వారు 108 కి సమాచారం అందించడంతో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా రక్తం కారుతుండగాఈ ఎం టి కవిత రక్త శ్రావం కాకుండా ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాపాయ పరిస్థితుల నుండి కాపాడారు ప్రాణ పాయ స్థితి నుండి కాపాడినందుకు 108 సిబ్బంది ని అభినందించారు మెరుగైన చికిత్స కోసం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# రాత్రి పడుకునే ముందు ఈ పనులు చేస్తే హాయిగా నిద్రపోతారు..



ఈ మధ్య కాలంలో చాలా మంది నిద్రలేమి సమస్యతో ఎక్కువగా బాధపడుతున్నారు. దీని వల్ల పలు అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇందుకు కారణం మన జీవనశైలి కూడా కావొచ్చు. కాబట్టి, మనం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రశాంతమైన నిద్ర కూడా చాలా ముఖ్యం. మంచి నిద్ర మీ మానసిక, శారీరక ఆరోగ్యానికి చాలా అవసరం. మీరు రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోతే మీ దినచర్యలో కొన్ని మార్పులు చేసుకోవడం మంచిది. కాబట్టి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**నిర్ణీత సమయంలో పడుకోండి**

మీ శరీరానికి ఒక నిర్దిష్ట దినచర్య చాలా అవసరం. క్రమం తప్పకుండా, ప్రతి రోజు ఒకే సమయంలో పడుకోవడం, నిద్రలేవడం అలవాటు చేసుకోండి.

స్క్రీన్ సమయాన్ని పరిమితం చేయండి

పడుకునే ముందు మొబైల్ ఫోన్, టీవీ లేదా ల్యాప్‌టాప్ ఉపయోగించడం వల్ల నిద్ర హార్మోన్ అయిన మెలటోనిన్ ప్రభావితం అవుతుంది. పడుకునే ముందు పుస్తకం చదవడం లేదా డైరీ రాయడం వల్ల మీకు నిద్ర బాగా పడుతుంది.

**విశ్రాంతి వాతావరణాన్ని సృష్టించండి**

మంచి నిద్ర కోసం ప్రతిరోజు లైట్లు ఆఫ్ చేసి పడుకోండి. అలాగే, మృదువైన సంగీతాన్ని కూడా వినవచ్చు. ఇలా చేయడం వల్ల ప్రశాంతంగా నిద్రపోతారు. ఈ రకమైన వాతావరణం మీ మెదడుకు విశ్రాంతి, నిద్ర సమయం అని సంకేతాలు ఇస్తుంది.

**పగటిపూట ఎక్కువగా నిద్రపోకండి**

పగటిపూట కొద్దిసేపు పడుకోవడం ఆరోగ్యానికి మంచిదే. కానీ, ఎక్కువసేపు లేదా తప్పుడు సమయంలో నిద్రపోవడం వల్ల రాత్రిపూట మీ నిద్రపై ప్రభావం పడుతుంది. కాబట్టి, పగటి నిద్రను సరిగ్గా ప్లాన్ చేసుకోండి.

**కెఫిన్ కు దూరంగా ఉండండి**

కెఫీన్ మీ ఏకాగ్రత, శక్తిని పెంచుతుంది. కాబట్టి, నిద్రపోయే ముందు టీ, కాఫీ, ఎనర్జీ డ్రింక్స్ వంటివి తాగకపోవడమే మంచిది.

# రోడ్డు పక్కన జ్యూస్ తాగుతున్నారా..



తెలిస్తే షాక్ అవుతారు..

వేసవిలో చాలా మంది ఎక్కువగా ఫ్రూట్ జ్యూస్ లను తాగుతుంటారు. ఎందుకంటే, ఇవి శరీరానికి ఎంతో ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాకుండా, అవసరమైన పోషకాలను కూడా అందిస్తాయి. పుచ్చకాయ, మామిడి, ద్రాక్ష, నారింజ, ఇతర పండ్ల రసాలను కూడా ఈ సీజన్‌లో ఎక్కువగా తీసుకంటారు. అయితే, చాలా మంది ఎక్కువగా రోడ్డు పక్కన అమ్మే జ్యూస్ లను తాగుతుంటారు. కానీ, అలా రోడ్డు పక్కన ఉన్న ఫ్రూట్ జ్యూస్ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**కడుపు సంబంధిత సమస్యలు**

రోడ్డు పక్కన ఉన్న ఫ్రూట్ షాప్‌లో జ్యూస్ తాగితే వాటి వల్ల కడుపు సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే, రోడ్డుపై వెహికిల్స్ అదే పనిగా తిరుగుతుంటాయి. దాని నుండి వచ్చే దుమ్ము, ధూళి పక్కనే ఉన్న ఫ్రూట్స్‌పై పడే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, షాప్ నిర్వహకులు ఏ మాత్రం పరిశుభ్రత లేకుండా, నాణ్యత లేకుండా కూడా జ్యూస్ తాయారు చేసే అవకాశం ఉంటుంది. వాటిని మనం తీసుకోవడం వల్ల మోషన్స్, ఇన్‌ఫెక్షన్‌లు వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, రోడ్డు పక్కన ఉన్న షాప్‌లో జ్యూస్ తాగేటప్పుడూ జాగ్రత్తగా ఉండండి.

**జాగ్రత్తగా ఉండాలి**

వేసవిలో ఇటువంటి సున్నితమైన విషయాలను నిర్లక్ష్యం చేయడం వల్ల డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత లేదా తీవ్రమైన సమస్యలు వస్తాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఇది ప్రమాదకరం. అలాగే, పేగు సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే అధిక ఉష్ణోగ్రతల వద్ద బ్యాక్టీరియా త్వరగా పెరుగుతుంది. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ, నీరు, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులు పెరుగుతాయి. పండ్ల రసాలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, వాటిని సరిగ్గా కడిగి తయారు చేసుకోవాలి. లేదంటే వాటిపై చల్లబడే రసాయనాలు ప్రమాదకరంగా మారవచ్చు. మరీ ముఖ్యంగా, రోడ్డు పక్కన వ్యాపారులు పరిశుభ్రత పాటించాలి. దీనివల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి.

# చెరకు రసం ఎంతకాలం నిల్వ ఉంటుందో తెలుసా..

వేసవిలో అందరూ అమితంగా ఇష్టపడే ఆరోగ్యకరమైన పానీయాలలో చెరకు రసం ఒకటి. ఇది శరీరాన్నివెంటనే చల్లబరచి ఉత్సాహాన్ని నింపుతుంది. అంతేకాకుండా హైడ్రేటెడ్‌గా ఉంచే, శక్తినిచ్చే అనేక పోషకాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. కానీ, చెరకు రసం వెంటనే తాగమని ఎందుకు చెబుతారో మీకు తెలుసా? దానిని ఎందుకు నిల్వ చేయరు? అది చెడిపోవడానికి ఎంత సమయం పడుతుంది? చెరకు రసం గురించి తక్కువ మందికే తెలిసిన వాస్తవాలేంటి? ఈ ప్రశ్నలకు సమాధానం ఈ కథనంలో..

**చెరకు రసం తాజాగానే తాగాలా?**

చెరకు రసం తీసిన వెంటనే దానిలో ఆక్సిడేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అంటే దాని రుచి, రంగు, పోషకాలు వేగంగా మారడం ప్రారంభిస్తాయి. కాబట్టి, తాజాగా తాగడం మంచిది.

**చెడిపోవడానికి ఎంత సమయం పడుతుంది?**

చెరకు రసం 15 నుంచి 20 నిమిషాల్లోనే రంగు మారడం ప్రారంభమవుతుంది. ముఖ్యంగా వేసవిలో గంటలోనే చెడిపోతుంది. అందుకే దీన్ని తయారు చేసి వెంటనే తాగాలి.

**ఎందుకు నిల్వ చేయరు?**

చెరకు రసంలో సహజ చక్కెర పుష్కలంగా ఉంటుంది. ఇది బ్యాక్టీరియా వేగంగా పెరిగేందుకు అనువైన పదార్థం. మీరు నిల్వ చేయడానికి ప్రయత్నించినా అది త్వరగా పులిసి పుల్లగా లేదా విషపూరితంగా మారుతుంది.

**ఫ్రిజ్‌లో ఉంచవచ్చా?**

కాసేపు ఆగి తాగాలి అని భావిస్తే చెరకు రసాన్ని 30-40 నిమిషాలకు మించి ఫ్రిజ్‌లో ఉంచకండి. ఆ సమయానికే రుచి చెడిపోయి పోషకాలు తగ్గిపోవచ్చు. కానీ, హానికరం కాదు.

**త్వరగా ఆక్సీకరణం చెందడానికి కారణం?**

చెరకు రసంలో ఉండే ఎంజైమ్‌లు, చక్కెర వాతావరణంతో అనుసంధానం అయిన వెంటనే ఆక్సిజన్‌తో చర్య జరుపుతాయి. దీని కారణంగా దాని రంగు గోధుమ రంగులోకి మారడం మొదలవుతుంది.

**ఐస్ వేయడం మంచిదేనా?**

చెరకు రసానికి ఐస్ జోడించడం వల్ల చల్లగా ఉండి ఆక్సిడేషన్ ప్రక్రియ నెమ్మదిస్తుంది. కానీ అది పరిమిత కాలం వరకు మాత్రమే సురక్షితంగా ఉంటుంది.

**ఏ వ్యాధులకు ప్రయోజనకరం?**

కామెర్లు, అలసట, మూత్ర సంబంధిత సమస్యలు, డీహైడ్రేషన్ సమస్యలు ఉన్నవారికి చెరకు రసం అద్భుత ఔషధం. ఇది కాలేయాన్ని కూడా డీటాక్స్‌ఫై లేదా శుద్ధి చేస్తుంది.

**ప్లాస్టిక్ సీసాలలో ఎందుకు నిల్వ చేయకూడదు?**

ప్లాస్టిక్‌లో ఉంచడం వల్ల రసం రుచి, నాణ్యతపై ప్రభావం పడుతుంది. ఇందులోని పదార్థాలు ప్లాస్టిక్ తో రసాయన చర్య జరిపేందుకు కారణవుతాయి.

**నిమ్మకాయ, అల్లం జోడించడం అవసరమా?**

నిమ్మకాయ, అల్లం కలపడం వల్ల రుచి బాగా ఉండటమే కాకుండా ఆక్సిడేషన్ ప్రక్రియ కూడా నెమ్మదిస్తుంది.

**తాగడానికి ఉత్తమ సమయం ఏది?**

ఉదయం ఖాళీ కడుపుతో లేదా మధ్యాహ్నం భోజనానికి ముందు చెరకు రసం తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనకరం. ఇలా చేస్తే శరీరానికి శక్తి దక్కుతుంది. జీర్ణక్రియను మెరుగుపడుతుంది.

# ఛాతీలో మంట వేధిస్తుందా?

ఏం తిన్నా ఛాతీలో మంట వేధిస్తుంటే దాన్ని అసిడిటీగానే పరిగణించాలి. అయితే ఈ సమస్యను అధిగమించగలిగే యోగాసనాలు ఉన్నాయి. అవేంటంటే....

**మార్జారియాసనం**

వెన్ను, పొత్తికడుపు మీద ప్రభావం చూపించే ఆసనమిది. జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణను పెంచి, జీర్ణసంబంధ అవయవాలకు ఈ ఆసనంతో వ్యాయామం దక్కుతుంది. సున్నితమైన మర్దన జరిగి జీర్ణవ్యవస్థ క్రమబద్ధమై, అసిడిటీ నుంచి విముక్తి లభిస్తుంది.

- ఈ ఆసనం ఎలా వేయాలంటే.....
- చేతులు, మోకాళ్ల మీద బల్ల ఆకారంలో నేల మీద కూర్చోవాలి.
- ఈ భంగిమలో మోకాళ్లు అరడుగు దూరంలో, చేతులు నిటారుగా నేల మీద ఆనించి ఉంచాలి.
- ఊపిరి పీల్చుతూ, తలను నెమ్మదిగా పైకి లేపి వెనక్కి వాల్చాలి.
- ఇలా చేస్తూ వీపును పైకి లేపి విల్లు ఆకారంలో వంగాలి.
- ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, నెమ్మదిగా వెన్ను వంచుతూ, ఊపిరి వదులుతూ పూర్వ స్థితికి రావాలి.

**అధోముఖశవాసనం**

ఆ ఆసనంలో శరీర బరువు చేతులు, కాళ్లపై పడుతుంది. ఈ ఆసనంతో పొత్తికడుపులోకి ప్రాణవాయువు వెళ్లి అసిడిటీ అదుపులోకి వస్తుంది. ఈ ఆసనం వేయడం కూడా సులువే! దీన్ని ఎలా వేయాలంటే....

- చేతులు, కాళ్ల ఆసరాతో శరీరాన్ని బల్ల ఆకారంలో వంచాలి.
- ఊపిరి వదులుతూ నడుమును పైకి లేపి, చేతులు, కాళ్లు నిటారుగా ఉంచాలి.
- చేతులు, భుజాలకు, కాళ్లు, తుంటికి సమాంతరంగా ఉండాలి. కాలి బొటనవేళ్లు ముందుకు ఉండాలి.
- ఇప్పుడు చేతులు నేల మీద బలంగా తాకిస్తూ, తలను వంచాలి. ఈ భంగిమలో చెవులు చేతులను తాకాలి.
- ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, మోకాళ్లను వంచి, శరీరాన్ని పూర్వ స్థితికి తీసుకురావాలి.
- ఈ ఆసనం శరీరానికి స్వాంతన కలిగించి, జీర్ణవ్యవస్థకు విశ్రాంతిని అందిస్తుంది.

# కోలా వారి వివాహ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)
సత్తుపల్లి: తుంబూరు గ్రామం లో జరుగుతున్న కోలా నాగేశ్వర రావు, సుజాత దంపతుల కుమారుని వివాహ వేడుక లో పాల్గొని వధువు, వరులను టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# కోమల్లలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 18: మండలంలోని కోమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతా స్థిరపడిన మిత్రులంతా ఒక్క చోటకు చేరి.. చిన్న నాటి మధుర స్మృతులను నెమరువేసుకుంటూ సందడి చేశారు. పరస్పరణ ఒకరినొకరు పలకరించుకొని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాటి గురువులను శాలువాలతో సత్కరించి మెమొ%శీ %టోలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు వీరన్న, శ్రీనివాస్, మోహినిబాయి, సిద్దేశ్వర్, అబ్బాస్, పూర్వ విద్యార్థులు శివాజీ, శేఖర్, బ్రహ్మచారి.నరేష్, రాజు, అశోక్, సుహాసిని, స్వప్న,



అరుణ, రమ, అనిత. నవనీత తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అందోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ చంటి క్రాంతి కిరణ్



సంగారెడ్డి/అందోల్/రాయికోడ్/మే19/అక్షరం న్యూస్:-
రాయికోడ్ మండలం సిరూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షాపురం అశోక్ సోదరుడి వివాహం నల్లంపల్లి ఎక్స్ రోడ్ లో గల ఎస్.ఎస్ పాటిల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఆ యొక్క వివాహనికి అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ మరియు డిక్కీ వైస్ చైర్మన్ రాహుల్ కిరణ్ చంటి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల మాజీ జడ్పీటీసీ పైతర సాయికుమార్, రాయికోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, వరం మాజీ వైస్ చైర్మన్ బి.తుకారాం, వీరభద్రేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఎం.సంగమేశ్వర్ పాటిల్,కె. శంకర్, నజీమ్ పాటిల్, మహబూబ్ పాటిల్, కిష్టారెడ్డి, అంజి ముదిరాజ్, అంజయ్య, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



ఓదెల/ పెద్దపల్లి మే. 18(అక్షరం న్యూస్)
ఓదెల మండల కేంద్రంలో మారుతి ఫంక్షన్ హాల్ లో శ్రీరామోజు లావణ్య శ్రీనివాసుల ప్రథమ పుత్రిక స్నేహ హరీష్ చారి లా వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు వీరు వెంట మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, చీకట్ల మొండయ్య మీనుగు సంతోష్, రా పెల్లి రాజయ్య , ఓదెల మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వెలి సోజు రవీంద్ర చారి తదితరులు ఉన్నారు.

## గబ్బెటలో ఉచిత వైద్య శిబిరం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 18: మండలంలోని గబ్బెట గ్రామంలో జనగామ పట్టణంలోని వారాహి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారాహి హస్పిటల్ డాక్టర్లు రంగు కార్తీక్ గౌడ్, దూలం ప్రదీప్, మడిపల్లి ఉదయ్ కుమార్ నడికట్టు శిరీష మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చిన్న. పెద్ద అనే తేడా లేకుండా ఆహార అలవాట్ల కారణంగా పలు ఆనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని. వాటిని ముందస్తుగా గుర్తించేందుకు ప్రతి ఒక్కరు తరచుగా వైద్య పరీక్షలు చేయి చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో సునంద, శివకుమార్, జిట్టెబోయిన రాజు, సురేష్, అంజమ్మ రేణుక, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా తుమ్మల పల్లి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) , మే 18: భారతీయ జనతా పార్టీ రఘునాథపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కన్నాయిపల్లి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి సోమేశ్వర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం సోమేశ్వర్ మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండ బూత్ స్థాయి నుండి బీజేపీని మరింత బలోపేతం చేయడాని అంకిత భావంతో పనిచేస్తానని అన్నారు. నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, పడకంటి రవిందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్ఐవి మృతులకు క్యాండిల్ లైట్లతో నివాళి



పెద్దపల్లి టౌన్ మే 18 అక్షరం న్యూస్
వరల్డ్ క్యాండిల్ మెమోరియల్ లైట్ డేను పురస్కరించుకొని 18-05-2025 నాడు సాయంత్రం 07.00 గంటలకు జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి క్యాండిల్ లైట్ మెమోరియల్ ర్యాలిని బస్ స్టేషన్ కూడలి వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా క్యాండిల్ లైట్ లను వెలిగించి %ఎ×ఎ/సూ×ణూ% తో మరణించిన వారికి నివాళులు అర్పించడం, %ఎ×ఎ% తో జీవించుతున్న వారికి సంఘీభావం తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమము ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె వి సుధాకర్ రెడ్డి, ఐ. సి. టి. సి. సిబ్బంది శ్రీనువాస్, శంకర్, డెమో వెంకటేశ్వర్లు వివిధ ఎన్ జి ఓ సభ్యులు పాల్గొన్నారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి,

## రామిల్ల రవీంద్ర కుమార్ నాలుగవ వర్ధంతి సందర్భంగా అన్నదానం.



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామిల్ల రవీంద్ర కుమార్ నాలుగవ వర్ధంతిని పురస్కరించుకొని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ గోదావరిఖని అమ్మ పరివార్ ఆశ్రమంలో వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఆదివారం అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని రామిల్ల రవీంద్ర కుమార్ గారి తల్లిదండ్రులు రామిల్ల రాజలింగం %-% మంగళ దంపతులు, వారి సతీమణి శైలజ గారు, వారి కుటుంబ సభ్యులు మహేంద్ర కుమార్-సుప్రియ , గురుపాదం మల్లేశం వారి యొక్క కుటుంబ సభ్యులందరూ, అమ్మ పరివార్ ఆశ్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిల వారి వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)
పెనుబల్లి: గుర్రాల చెరువు గ్రామం లో జరుగుతున్న సాయిల నాగభూషణం, నాగమణి దంపతుల కుమారుని వివాహ వేడుక లో పాల్గొని వధువు, వరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబుకి హనుమాన్ జయంతి వేడుకల ఆహ్వానం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరంన్యూస్)
సత్తుపల్లిలి: వేంసూరు రోడ్ - కొత్తూరు గ్రామ సమీపాన ఉన్నటువంటి శ్రీ కోదండ సీతారామ లక్ష్మణ సమేత మెట్టంజనేయ స్వామి వారి జయంతి వేడుకల సందర్భంగా అలయ కమిటీ సబ్యులు టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి జయంతి వేడుకలకు ఆహ్వానించారు..

## నవీన్ చంద్ర యాక్షన్ డ్రామా.. హైప్ పెంచేస్తున్న కరాలి లుక్




అందాల రాక్షసి సినిమాతో హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు నవీన్ చంద్ర . ఆ తర్వాత ఓ వైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా మరోవైపు లీడ్ రోల్స్‌లో నటిస్తున్నాడు. ఈ టాలెంటెడ్ యాక్టర్ తాజాగా కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. నవీన్‌చంద్ర నటిస్తోన్న కొత్త ప్రాజెక్ట్ కరాళి (%ఖుతీఖుశ్రీఱ%). రాకేశ్ పొట్టా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వింక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్ బ్యానర్‌పై మండలపు శివకృష్ణ నిర్మిస్తున్నారు.

రాశిసింగ్, కాజల్ చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రం నేడు పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత సాహు గారపాటి, నటుడు రాజా రవీంద్ర ఈవెంట్‌కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ..కొత్త వ్యక్తులు కొత్త ఆలోచనలతో వస్తే శివ లాంటి వంటి ధైర్యవంతులైన నిర్మాతలు ముందుకు వచ్చి సినిమాలు తీయాలి. 'కరాలి' అనే టైటిల్ ప్రత్యేకమైంది. టైటిల్‌లాగే సినిమా కూడా అంతే కొత్తగా ఉంటుంది. నేను ఇంతకు ముందు చేయని విభిన్నమైన యాక్షన్ డ్రామా ఇది.కాజల్ చౌదరి ఇటీవల నటించిన 'అనగనగ' అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రేక్షకులు, మీడియా నన్ను ఎప్పుడూ ప్రోత్సహించారు. అందరూ ఆస్వాదించేలా మేము ఈ సినిమా తెరకెక్కిస్తున్నామన్నాడు నవీన్ చంద్ర.

## జూన్ ఒకటి నుంచి థియేటర్లు బంద్.. ఎగ్జిబిటర్ల షాకింగ్ నిర్ణయం..!




తెలంగాణ, ఏపీకి చెందిని మూవీ ఎగ్జిబీటర్లు ఆదివారం కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై అద్దె ప్రాతిపదికన సినిమాలను ప్రదర్శించలేమని, పర్సంటేజ్ రూపంలో చెల్లిస్తేనే ప్రదర్శన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో జూన్ ఒకటో తేదీ నుంచి థియేటర్లను మూసివేయాలని నిర్ణయించారు. తెలుగు ఫిల్మ్ చాంబర్‌లో ఆదివారం ఎగ్జిబిటర్లు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు దిల్ రాజు, దగ్గుబాటి సురేశ్‌బాబు పాల్గొన్నారు.వాస్తవానికి ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య పర్సంటేజీల విషయంలో చాలాకాలంగా చర్చ కొనసాగుతుండగా.. ప్రస్తుతం అద్దెల రూపంలో సినిమాలను ప్రదర్శించడం సాధ్యం కాదని ఎగ్జిబిటర్లు పేర్కొంటున్నారు. పర్సంటేజీలు ఇవ్వడం తమకు సాధ్యం కాదని డిస్ట్రిబ్యూటర్లు పేర్కొంటున్నారు. ఇది నిర్మాతలకు ఇబ్బందికరంగా మారంది. ఈ క్రమంలో ఏర్పాటైన ఎగ్జిబిటర్ల సంయుక్త సమావేశంలో పర్సంటేజీ, ప్రభుత్వ విధానాలపై చర్చించి.. నిర్మాతలకు లేఖ రాయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఈ అంశం టాలీవుడ్‌లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. త్వరలో విడుదలయ్యే సినిమాలపై ఈ ప్రభావం పడే అవకాశం ఉంది.

## దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్‌లో ఎన్టీఆర్?

తాజా సమాచారం ప్రకారం సినీ పితామహుడిగా పరిశ్రమ కొనియాడే దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ లో నటించేందుకు తారక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ప్రచారం నడుస్తుంది. ఈ ప్రాజెక్టు వెనుక రాజమౌళి, కార్తికేయ, వరుణ్ గుప్తా ప్రమేయం కూడా ఉందని టాక్. అంతే కాదు.. ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధం కాగా, అది విన్న జూనియర్ ఎన్టీఆర్ చాలా ఎగ్జైట్ అయి ఓకే చేశారట. అయితే భారతీయ చలన చిత్ర పరిశ్రమ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రెండేళ్ల కిందటనే 'మేడ్ ఇన్ ఇండియా' అనే సినిమా అనౌన్స్ చేయగా, దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సమర్పణలో నితిన్ కక్కర్ మూవీని తెరకెక్కించబోతున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, త్వరలో వెల్లడిస్తామని అప్పుడు చెప్పగా, ఆ తర్వాత దాని నోరు విప్పింది లేదు. కాని ఇప్పుడు ఉన్నట్టుండి ఇందులో ఎన్టీఆర్ నటిస్తారని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. దాదాసాహెబ్ ఫాల్కే జీవితం చాలా పెద్దది. అలాంటి కథలను కచ్చితంగా ఇప్పటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.

# అంత అందంగా ఉండే పాయల్ రాజ్‌పుత్ వింత సమస్యతో బాధపడుతుందా?

ఇండస్ట్రీలో హీరోయిన్స్ గా సక్సెస్ అవ్వడం అంత ఆషా మాషీ కాదు. అయితే కొందరు మాత్రం ఓవర్‌నైట్ స్టార్స్‌గా మారుతున్నారు. ఒకే ఒక్క సినిమాతో స్టార్ స్టేటస్ పొందుతున్నారు. అలాంటి వారిలో పాయల్ రాజ్‌పుత్ ఒకరు. ఈ అమ్మడు ఆర్ఎక్స్ 100 చిత్రంతో మంచి హిట్ అందుకుంది. ఇందులో నెగెటివ్ పాత్ర పోషించి అందరి మన్ననలు పొందింది. పాయల్ నటించిన తొలి చిత్రం హిట్ అందుకున్నప్పటికీ ఆ తర్వాత అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. అయితే హిట్స్ ఫ్లాప్స్ అనే సంబంధం లేకుండా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తుంది. ఈ మధ్య మంగళవారం అనే సినిమాతో మరో మంచి హిట్ తన ఖాతాలో వేసుకుంది.



పాయల సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తనకు సంబంధించిన పర్సనల్, ప్రొఫెషనల్ విషయాలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా కంటి సమస్యతో బాధపడుతున్నట్టుగా చెప్పుకొచ్చింది. తన కంటికి ఏమీ కూడా సరిగ్గా కనిపించడం లేదట. అలా హెల్త్ బాగా లేకపోయినా కూడా ఇచ్చిన కమిట్మెంట్ కోసం ఓపెనింగ్ ఈవెంట్ కోసం వెళ్లిందట. తన కంటికి మాత్రం అన్నీ రెండు రెండుగా కనిపిస్తున్నాయట. అక్కడ ఎలా మేనేజ్ చేస్తానో. ఈ కళ్ల అద్దాలతో అయితే కవర్ చేశాను అంటూ పాయల్ చెప్పుకచ్చింది. ఈ అమ్మడికి ఏ సమస్య వచ్చిందో తెలియక అభిమానులు కూడా కంగారు పడుతున్నారు.

ఇక పాయల్ ప్రస్తుతం సరైన అవకాశం, సక్సెస్ కోసం చూస్తోంది. ఆర్ఎక్స్ 100 తరువాత అవకాశాలు బాగానే వచ్చిన కూడా అవన్నీ సక్సెస్ కాలేకపోయాయి. .

చివరకు మంగళవారం అంటూ మళ్లీ అజయ్ భూపతి వల్లే హిట్టు దొరికింది. అలా చాలా ఏళ్లకు మళ్లీ మంగళవారం అంటూ హిట్టు కొట్టినా పాయల్ కి అవకాశాలు కరువయ్యాయి. ఈ ముద్దుగుమ్మ తెలుగులో మొత్తం 12 సినిమాల్లో నటిస్తే కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. యంగ్ హీరో కార్తికేయ సరసన ఆర్ఎక్స్ 100 మూవీ ,మంగళవారం సినిమా చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. ఈ భామ తెలుగుతోపాటు కన్నడ, పంజాబీలో పలు చిత్రాల్లో నటించింది. కానీ అక్కడ సైతం నిరాశే ఎదురైంది. ఇక చేసేదేమి లేక అందాల ఆరబోతతో కుర్రకారును కవ్విస్తూ ఉంటుంది పాయల్ రాజ్ పుత్.

# మిథున్ చక్రవర్తికి షాక్ ఇచ్చిన బీఎంసీ..!

ప్రముఖ బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తికి బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) షాక్ ఇచ్చింది. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారంటూ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మలాడ్‌లోని ప్రాంగణంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారంటూ అధికారులు నోటీసులు పంపారు. అనుమతి లేకుండా గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మెజనైన్ ఫ్లోర్‌ను నిర్మించారని నోటీసులో బీఎంసీ పేర్కొంది. సాధారణంగా రెండు అంతస్తుల మధ్య పాక్షికంగా నిర్మించే ఫ్లోర్‌ను మెజనైన్ ఫ్లోర్‌గా పేర్కొంటారు.

ఇలాంటి నిర్మాణాలతో పాటు, ఇటుక గోడలు, చెక్క పలకలు, గాజు అద్దాలు, ఏసీ షీట్లతో కూడిన పైకప్పుతో 10ఐ10 అడుగుల విస్తీర్ణంలో మూడు తాత్కాలిక నిర్మాణాలను కూడా అనుమతి లేకుండానే చేపట్టారని బీఎంసీ గుర్తించి నోటీసులు జారీ చేసింది. అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని.. లేకపోతే బీఎంసీ చట్టంలోని సెక్షన్ 475ఎ కింద చర్యలు తీసుకుంటామని బీఎంసీ తన నోటీసులో స్పష్టం చేసింది. నోటీసులపై మిథున్ చక్రవర్తి స్పందించారు. తాను ఎలాంటి అక్రమ నిర్మాణం చేపట్టలేదన్నారు. చాలా మందికి బీఎంసీ నోటీసులు ఇచ్చిందని.. వారికి సమాధానం పంపుతున్నట్లు పేర్కొన్నారు. బాలీవుడ్ ప్రముఖ నటుడికి అనేక విలాసవంతమైన బంగ్లాలు, హోటల్స్, వ్యవసాయ భూములు ఉన్నాయి. కోల్‌కతాలోని ఇంటితో పాటు,



అతనికి ముంబయిలో రెండు బంగ్లాలు కూడా ఉన్నాయి.

మిథున్ బాంద్రాలో ఒక ఇల్లు ఉంది. ముంబయిలోని మడ్ ఐలాండ్‌లో 1.5 ఎకరాల భూమిలో విలాసవంతమైన బంగ్లాను నిర్మించాడు. ఆ బంగ్లా విలువ ప్రస్తుతం రూ.45 కోట్లు. ముంబయితో పాటు ఊటీలోనూ ఓ ఫామ్ హౌస్ ఉంది. మిథున్‌కు తోటపని చాలా ఇష్టం. అందుకే తన ఇంటి చుట్టూ చెట్లు, మొక్కలను నాటుతూ వాటిని సంరక్షించుకుంటున్నారు. ఆయనకు ఊటీలో లగ్జరీ హోటల్స్ ఉన్నాయి. ఆయన మోనార్క్ గ్రూప్ ఆఫ్ హోటల్స్‌కు సీఈవో. ఊటీలోని ఆయన హోటల్ మోనార్క్‌లో 59 గదులు, నాలుగు లగ్జరీ సూట్లు, ఫిట్‌నెస్ సెంటర్, ఇండోర్ స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. తమిళనాడు, కర్ణాటకలోని పెద్ద నగరాల్లో లగ్జరీ హోటళ్లు సైతం ఉన్నాయి.

## క్రికెటర్ తో ప్రేమలో తమన్నా!!

తమన్నా గురించి సౌత్ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పనవ సరం లేదు. తన అందం, అభినయంతో తనకంటూ ప్రత్యేక పేరు సంపాదించుకుంది. ఈ క్రమంలో గతంలో ఈ హీరోయిన్ గురించి వైరల్ అయిన ఒక వార్త ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సౌత్ ఇండియాలో అన్ని భాషల్లో నటించింది హీరోయిన్ తమన్నా. ఇక సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా తనకంటూ మంచి పేరు సంపాదించుకుంది. ముఖ్యంగా తమిళ, తెలుగు ఇండస్ట్రీలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది ఈ హీరోయిన్. ప్రస్తుతం సినిమాలతోనే కాకుండా డిజిటల్ శ్రీను ఏరియాలో కూడా వెబ్ సిరీస్ తో తన హవా కొనసాగిస్తుంది%ొ%ఇక తమన్నా గత కొద్దిరోజులు నుంచి విజయవర్మతో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తమ ప్రేమని అధికారికంగా వెల్లడించడమే కాకుండా ఎన్నో ఈవెంట్స్ లో కలిసి కనిపించి మీడియా ముందర హల్చల్ చేశారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ కొద్దిరోజుల నుంచి మాత్రం వీరిద్దరూ బ్రేకప్ అయ్యారు అనే వార్త తెగ వైరల్ అవుతుంది. అయితే తమన్నా గురించి రూమర్స్ కొట్టేమీ కాదు. గతంలో కూడా ఒక పెద్ద రూమర్ తెగ వైరల్ అయింది. అదేమిటి అంటే స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ.. తమన్నా అప్పట్లో ప్రేమించుకున్నారు అని తెగ వినిపించింది. అయితే వీరిద్దరూ కూడా ఈ విషయం గురించి ఎప్పుడూ అధికారికంగా వెల్లడించలేదు. ఇక ఆ తరువాత కొన్ని విభేదాలు వల్ల విరిపోయారని అప్పుడే విరాట్ కోహ్లీ అనుష్క శర్మతో ప్రేమలో పడి పెళ్లి చేసుకున్నారు అన్న వార్తలు వచ్చాయి.. టిల్లో నిజం ఎంతుందో తెలియదు కానీ ఈ మధ్య విరాట్ కోహ్లీ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సమయంలో.. ఈ రూమర్ కూడా మరోసారి వినిపిస్తోంది.



## సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఎలెవన్ మూవీ




నవీన్ చంద్ర హీరోగా నటించిన 'ఎలెవన్' చిత్రం విడుదలకు ముందే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. విడుదలైన ప్రచార చిత్రాలు కూడా ఆసక్తికరంగా ఉండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. తాజాగా, చిత్ర యూనిట్ నిన్న మీడియా కోసం ప్రత్యేకంగా షోను ఏర్పాటు- చేసింది. సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాగా ఇది తెరకెక్కింది. విశాఖపట్నంలో వరుస హత్యలు సంచలనం సృష్టిస్తాయి. బాధితులను గుర్తించలేని స్థితిలో పోలీసులు తలలు పట్టుకుంటారు. ఈ కేసును డీల్ చేస్తున్న పోలీస్ ఆఫీసర్ శశాంక్‌కు ప్రమాదం జరగడంతో, ఏసీపీ అరవింద్ (నవీన్ చంద్ర) రంగంలోకి దిగుతాడు. అరవింద్ రంగంలోకి దిగిన కూడా హత్యలు ఆగవు. హంతకుడితో పాటు హత్యకు గురైన వారి ఆనవాళ్లు కూడా దొరకవు. సవాలుగా మారిన ఈ కేసులో చివరకు ఓ చిన్న ఆధారం లభిస్తుంది. అయితే ఈ క్లూతో నేరస్థుడిని అరవింద్ ఎలా పట్టుకున్నాడు. నేరస్థుడికి ఎవరు సహాయం చేశారు? అసలు ఆ సైకో ఎందుకు హత్యలు చేస్తున్నాడన్నదే అసలు కథ. సినిమా ప్రారంభంలో ఇది ఒక సాధారణమైన ఇన్వెస్టిగేటివ్ డ్రామా అనిపించినా, ఇంటర్వెల్ తర్వాత కథ ఊహించని మలుపు తిరుగుతుంది. ఫస్ట్ హాఫ్‌లో మనం ఊహించిన విధంగానే కథ సాగుతుంది. అయితే, సెకండ్ హాఫ్‌లో దర్శకుడు ఊహకు అందని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాడు. ఇది కొత్త కథ కానప్పటికీ, తెలివైన కథనంతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం అభినందనీయం. రివెంజ్ స్టోరీలు చాలా చూసినప్పటికీ, ఇందులో చూపించిన అంశం లాజికల్‌గా ఉండటం విశేషం. ఒక పోలీస్ ఆఫీసర్ ఆరు హత్యల మిస్టరీని ఛేదించే క్రమంలో ఎదుర్కొన్న సవాళ్లు, అనూహ్యమైన ట్విస్ట్‌లు ప్రేక్షకులను అలరిస్తాయి. అయితే, సినిమాలో మరికొంత మంది తెలిసిన నటీనటులు ఉంటే సినిమా మరింత మెరుగ్గా ఉండేదని చెప్పవచ్చు.

నవీన్ చంద్ర పోలీస్ ఆఫీసర్ పాత్రలో అద్భుతంగా నటించాడు. ముఖ్యంగా కొన్ని ఎక్స్‌ప్రెషన్స్‌తో అతను ప్రేక్షకులను బాగా ఆకట్టు-కుంటాడు. హీరోయిన్ పాత్ర పరిమితంగా ఉన్నప్పటికీ, ఆ పాత్ర పోషించిన నటి తన పరిధి మేరకు బాగానే నటించింది. శశాంక్, కిరీటి వంటి ఇతర నటీ-నటు-లు కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు. సినిమాటోగ్రఫీ సినిమాకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా యొక్క మూడ్‌ను మరింత ఎలివేట్ చేసింది. పాటలు అంతగా గుర్తుండిపోయేలా లేనప్పటికీ, నేపథ్య సంగీతం ఆకట్టుకుంటుంది. సినిమా నిడివి కూడా చాలా క్రిస్ప్‌గా ఉండటం సినిమాకు ప్లస్ పాయింట్. అయితే, కొన్ని ఎమోషనల్ సీన్స్‌ను మరింత బాగా తీర్చిదిద్ది ఉంటే సినిమా మరింత కనెక్ట్ అయ్యేది. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్టుగా ఉన్నాయి.

## అమెజాన్ ప్రైమ్‌లో అర్జున్ సన్నాఫ్ వైజయంతి

నటులు కల్యాణ్ రామ్, విజయశాంతి కలిసి నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదలైంది. తల్లి కొడుకుల అనుబంధం, యాక్షన్ ప్రధానంగా సాగిన ఈ సినిమాకు థియేటర్లలో మిశ్రమ స్పందన లభించింది. అయితే ఈ సినిమా ఇటీవల రెంటల్ విధానంలో ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి వచ్చిన విషయం తెలిసిందే. రెంటల్ రావడంతో సినిమా చూద్దం అనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైంది. అయితే తాజాగా ఈ సినిమాను రెంటల్ నుంచి తొలగించి ఫ్రీగా అందుబాటులోకి తీసుకోచ్చారు. ప్రైమ్ చందదారులు ఈ సినిమాను ఉచితంగా చూడవచ్చు.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వైజయంతి (విజయశాంతి) అనే నిజాయితీగల ఐపీఎస్ అధికారి చుట్టూ తిరుగుతుంది. ఆమెకు అర్జున్ (కళ్యాణ్ రామ్) అనే ఒకే ఒక్క కొడుకు ఉంటాడు. అర్జున్‌ను ఎలాగైనా ఐపీఎస్ అధికారిగా చూడాలనేది వైజయంతి కల. దాని కోసం ఆమె అతన్ని ఐపీఎస్ చదివించి శిక్షణ కోసం ఢిల్లీకి పంపుతుంది. ఏడాది శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి రావాల్సిన అర్జున్, వెళ్లిన ఐదో రోజే తిరిగి వస్తాడు. అందుకు కారణం అతని తండ్రి మరణం. నావికాదళ అధికారి అయిన అతని తండ్రి సముద్రంలో జరిగిన ప్రమాదంలో మరణించాడని పోలీసులు చెబుతారు. అయితే నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు, అది ఒక హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్, తన తండ్రిని చంపిన వారిపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ వైజయంతి అతన్ని వారించి, చట్ట ప్రకారం దోషులకు శిక్ష పడేలా చూస్తానని చెబుతుంది. అంతేకాకుండా, అర్జున్‌ను ఐపీఎస్ పూర్తి చేయమని చెప్పి మళ్లీ శిక్షణకు పంపిస్తుంది. ఒక సంవత్సరం తర్వాత అర్జున్ శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి వస్తాడు. అదే రోజు అతని తండ్రి కేసు యొక్క తీర్పు వెలువడుతుంది. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుండి బయటకు వస్తూనే వైజయంతిని అవమానకరంగా మాట్లాడుతారు. అన్యాయం ముందు చట్టం మరియు న్యాయం ఓడిపోవడం అర్జున్ కళ్లారా చూస్తాడు. తన కళ్ల ముందే తల్లిని అవమానిస్తుంటే అతను తట్టు-కోలేకపోతాడు. అతని కోపం కట్టలు తెంచుకుంటుంది. కోర్టు ఎదురుగానే ఒక హంతకుడిని కొట్టి చంపేస్తాడు. అంతేకాదు, తన తండ్రి హత్యకు కారణమైన ముఠాలోని 41 మందిని నరికి చంపుతాడు.

# ప్లే ఆఫ్స్‌కు గుజరాత్, పంజాబ్





### ఆర్సీబీకి ఖరారయిన ప్లేఆఫ్స్ బెర్తు

న్యూఢిల్లీ, మే 18: డబుల్ హెడర్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లలో పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ విజయాలు సాధించాయి. ఆదివారం మ్యాచ్‌ల ఫలితంతో మూడు జట్లకు ప్లే ఆఫ్ బెర్తులు ఖరారయ్యాయి. పాయింట్ల పట్టికలో ఉన్న గుజరాత్ టైటాన్స్, రెండో ప్లేస్‌లో ఉన్న ఆర్సీబీ, మూడో స్థానంలో కొనసాగుతున్న పంజాబ్ కింగ్స్ జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకున్నాయి. ఇక నాలుగో స్థానం కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు పోటీ పడుతున్నాయి. మరి ఈ మూడు జట్లలో ప్లే ఆఫ్ బెర్తును ఎవరు ఖరారు చేసుకుంటారో..

దంచికొట్టిన పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీడబుల్ హెడర్ మ్యాచ్‌లలో నాలుగు జట్లూ పరుగుల వరద పారించాయి. మొదటి మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేయగా.. 220 పరుగుల ఛేదనతో బరిలోకి దిగిన రాజస్థాన్ 7 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసి విజయానికి పది పరుగుల దూరంలో నిలిచిపోయింది. ఇక రెండో మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 3 వికెట్లు కోల్పోయి 199 పరుగులు చేస్తే.. 200 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన గుజరాత్ వికెట్లేమీ కోల్పోకుండా 205 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. పది వికెట్ల తేడాతో ఓడిపోవడం ఢిల్లీకిది మూడోసారి మాత్రమే.

# సాఫ్ విజేత భారత్.. ఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై విజయం

యుపియా : సాఫ్ అండర్-19 చాంపియన్‌షిప్ టైటిల్‌ను యువ భారత జట్టు సొంతం చేసుకుంది. ఆదివారం యుపియా (అరుణాచల్‌ప్రదేశ్)లో జరిగిన ఫైనల్‌లో భారత్ 1-1 (4-3)తో బంగ్లాదేశ్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. నిర్దేశిత సమయానికి ఇరు జట్ల స్కోర్లు సమం కాగా.. పెనాల్టీ షూటౌట్ ద్వారా తేలిన ఫలితంలో యువ భారత్ అదరగొట్టింది. మొదట 2వ నిమిషంలోనే గోల్ కొట్టిన భారత్.. ఆ తర్వాత ఆ జోరు చూపించలేకపోయింది. 61వ నిమిషంలో జాయ్ అహ్మద్ గోల్ చేయడంతో బంగ్లా స్కోరును సమం చేసింది. షూటౌట్‌లో భారత్ వరుసగా హ్యాట్రిక్ గోల్స్ చేసి విజేతగా నిలిచింది.




## రన్నరప్‌గా బాంబ్రీ

ఢిల్లీ : ఈ ఏడాది రెండో డబుల్స్ టైటిల్ సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన భారత టెన్నిస్ స్టార్ యూకీ బాంబ్రీ.. ఆఖరి మెట్టుపై తడబడ్డాడు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న బోర్డెక్స్ చాలెంజర్ టోర్నీలో భాగంగా ఆదివారం ముగిసిన పురుషుల డబుల్స్ ఫైనల్‌లో నాలుగో సీడ్ బాంబ్రీ, రాబర్ట్ గాలోవే (అమెరికా) ద్వయం..6-7 (1/7), 6-7 (2/7)తో ఫ్రాన్సిస్కొ కాబ్రల్ (పోర్చుగల్)-లుకాస్ మీడ్లర్ (ఆస్ట్రేలియా) చేతిలో ఓటమిపాలైంది.

## విజేతలుగా అల్కరాజ్, జాస్మిన్

రోమ్ : ఇటాలియన్ ఓపెన్ సింగిల్స్ విభాగాల్లో కార్లొస్ అల్కరాజ్ (స్పెయిన్), జాస్మిన్ పవులోని (ఇటలీ) టైటిల్స్ గెలిచారు. పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో అల్కరాజ్.. 7-6 (7/5), 6-1తో యానిక్ సిన్నర్ (ఇటలీ)ని ఓడించాడు. మహిళల సింగిల్స్ ఫైనల్‌లో ఇటలీ టెన్నిస్ స్టార్ జాస్మిన్ పవులోని.. 6-4, 6-2తో కోకో గాఫ్ (అమెరికా)ను చిత్తు చేసి టైటిల్ దక్కించుకుంది.

## ఓటీటీలోకి హిట్ 3..




యువ హీరో నాని లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్ థియేటర్లలో ఘన విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. వాల్‌పోస్టర్ సినిమా, యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై ప్రశాంతి త్రిపిర్నేని, నానిలు ఈ చిత్రాన్ని నిర్మించారు. రిలీజ్‌కి ముందే టీజర్స్, పోస్టర్లు, ట్రైలర్ ద్వారా భారీ అంచనాలు ఏర్పడిన ఈ సినిమా, మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. విడుదలైన తొలి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్‌తో దూసుకెళ్తున్న ఈ మూవీ, బాక్సాఫీస్ వద్ద 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. కొంతమంది విమర్శకులు సినిమాలో రక్తపాతం, హింస అధికంగా ఉన్నట్లు వ్యాఖ్యానించినప్పటికీ, నాని క్రేజ్ వల్ల ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తున్నారు. ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది. ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. తాజా సమాచారం మేరకు, నెట్‌ఫ్లిక్స్ హిట్-3 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం నెట్‌ఫ్లిక్స్ చిత్ర బృందానికి రూ. 50 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం. థియేటర్లలో విడుదలైన 5 వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ చేయాలన్న డీల్ కుదిరిందని టాక్. అంటే జూన్ మొదటి లేదా రెండో వారంలో హిట్-3 నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశముంది. శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించగా, సూర్య శ్రీనివాస్, రావు రమేష్, సముద్ర ఖని, కోమలి ప్రసాద్, నెపోలి యన్, రవీంద్ర విజయ్, ప్రతీక్ బబ్బర్, టిస్కా చోప్రా కీలక పాత్రల్లో నటించారు. అదేవిధంగా, కొంతమంది స్టార్ హీరోలు క్యామియో రోల్స్ లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంగీతాన్ని మిక్కీ జే. మేయర్ అందించారు. త్వరలోనే హిట్-3 ఓటీటీ రిలీజ్‌కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609